## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers


JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:324 | గురువారం జూన్ 26 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అదనపు కలెక్టర్లు వారంలో రెండు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించాలి సీఎం రేవంత్ ఆదేశం

- అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించాలని సీఎం సూచించారు.
- ప్రభుత్వ బడుల్లో పెరుగుతున్న ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు అధికారులు సీఎంకు వివరించారు.

2లో



## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు

- విజయవాడ కేంద్రంగా ఈ కార్పొరేషన్ పనిచేస్తుంది.
- వరద జలాల నిర్వహణ, పోలవరం-బనకచర్ల నిర్మాణం, ఇతర ప్రాజెక్టుల పూర్తి దీని లక్ష్యాలు.
- అన్ని అధ్యయనాలు చేశాకే కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు జీవోలో ఉంది.
- బనకచర్ల అక్రమమని, నీటిని వదులుకోమని తెలంగాణ అంటున్న నేపథ్యంలో ఏపీ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది.

ఒకవైపు బనకచర్లపై తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తూ ఎలాగైనా అడ్డుకోవాలని ప్రయత్నిస్తుంటే.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం శరవేగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టు నిర్మాణం కోసం కొత్తగా ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

2లో




## హైదరాబాద్‌లో బోనాలు..

### నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం



హైదరాబాద్: జంటనగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని 2,783 ఆలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణ కోసం నిధులను చెక్కుల రూపంలో జారీ చేసిందన్నారు.

2లో



## సీఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ.. తెలంగాణ రైజింగ్ 2047కు ప్రశంస

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసించారు. ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ బ్లెయిర్.. ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు.



2లో

## మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదు:



# యోగాంధ్ర విజయాన్ని అందరూ కేస్ స్టడీ చేయాలి: ప్రధాని మోదీ

దిల్లీ: "11 ఏళ్లుగా అనేక చోట్ల యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నా. కానీ, ఎక్కడారాని అనుభూతి యోగా డే రోజు విశాఖలో వచ్చింది" అని ప్రధాని మోదీ అన్నారు.


కేంద్ర కేబినెట్ భేటీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏపీ ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్రపై మాట్లాడారు.



యోగా దినోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం అద్భుతంగా నిర్వహించిందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను మెచ్చుకున్నారు. యోగాంధ్ర నిర్వహణపై నివేదిక ఇవ్వాలని ఏపీని కోరినట్లు చెప్పారు. నివేదిక వచ్చాక మిగతా రాష్ట్రాలకు పంపించి స్టడీ చేయాలని చెబుతామన్నారు. యోగాంధ్ర విజయాన్ని అందరూ కేస్ స్టడీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

"చంద్రబాబు, లోకేశ్‌ను చూసి మిగతావారు నేర్చుకోవాలి: ప్రధాని మోదీ"

2లో..



# కొనసాగుతోన్న 'ఆపరేషన్ సింధు'..

### భారత్‌కు చేరుకున్న 71మంది ఏపీ వాసులు



# సంపాదకీయం

## విశ్వవేదికపై భారత్ స్థానమేమిటి

‘అరాచకత్వమే ప్రస్తుత వ్యవస్థగా కనిపిస్తోంది.. అలా అనిపించడం దారుణం కావచ్చు కాని అదే వాస్తవం..’ అని ఆర్‌ఎస్‌ఎస్ మేధావి రాం మాధవ్ తన తాజా పుస్తకం ‘ద న్యూ వరల్డ్ %-%ట్వంటీఫస్ట్ సెంచరీ గ్లోబల్ ఆర్డర్ అండ్ ఇండియా’లో చెప్పారు. ఈ పుస్తకాన్ని సోమవారం నాడు ఢిల్లీలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖడ్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ రాజకీయాలు అయోమయంగా, హింసాత్మకంగా ఉన్న సమయంలో రాంమాధవ్ పుస్తకానికి ప్రాధాన్యత లేకపోలేదు. ‘భారతదేశం తన స్వంత బలం ద్వారా తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలి కాని పాశ్చాత్య ఆధిపత్య భావజాలానికి లోనుకావడం వల్లకాదు. అంతర్జాతీయ దేశాలన్నీ ఉమ్మడి లక్ష్యం కోసం పనిచేసే బహుపక్ష వాదం క్షీణిస్తోంది. ఈ సమయంలో భారతదేశం ఊహాలోకంలో విహరించే బదులు తన ఆర్థిక ప్రగతిపై దృష్టి కేంద్రీకరించాలి..’ అని రాంమాధవ్ చెప్పిన విషయాలను ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా ఉటంకించారు. అంతర్జాతీయ ఒత్తిడికి లోనై నెలరోజుల క్రితం భారత పాకిస్థాన్‌లు యుద్ధం అంచు నుంచి వెనక్కి మళ్లాయి. అయితే ప్రపంచంలో ఎక్కడా శాంతియుత వాతావరణం లేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య 2022 ఫిబ్రవరిలో మొదలైన యుద్ధం కొనసాగుతూనే ఉన్నది. 2023 అక్టోబర్‌లో మొదలైన ఇజ్రాయిల్%-%హమాస్%-%హెజ్బుల్లా%-%హౌతీ%-%ఇరాన్ యుద్ధం ఇంకా ఆగలేదు. గాజాలో ఆహారం, సహాయం కోసం సరిహద్దుల్లో వేచి చూస్తున్న వందలాది పాలస్తీనీయులను ఇజ్రాయిల్ దళాలు మంగళవారం కాల్చి చంపుతున్నట్లు వార్తలు వచ్చాయి. ఇరాన్‌లో మూడు అణుస్థావరాలను ధ్వంసం చేసినట్లు అమెరికా ప్రకటించినప్పటికీ, ఇజ్రాయిల్%-%ఇరాన్ యుద్ధం ఎడతెరిపి లేకుండా సాగుతోంది.

గత మూడు దశాబ్దాలుగా ప్రపంచంలో అనేక ప్రాంతాల్లో చైనా విస్తరణ కొనసాగుతూనే ఉన్నది. ఈ మొత్తం పరిణామాల్లో భారతదేశం పాత్ర ఏమిటి? అన్న విషయంలో అంతటా అయోమయం నెలకొని ఉన్నది. పహల్గామ్‌లో పర్యాటకులను కాల్చి చంపిన పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఎండగట్టేందుకు భారత్ తన ప్రతినిధులను ప్రపంచ దేశాలకు పంపిన కొద్ది రోజుల్లోనే ఈ పరిణామాలు సంభవించాయి. మన ప్రతినిధులు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌ను కలిసిన వారం రోజుల్లోపే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వైట్ హౌజ్‌లో విందు ఇచ్చారు. పహల్గామ్‌లో ఉగ్రవాద ఘటనకు సూత్రధారి మునీరే అని భారత్ నిందించినప్పటికీ అతడికి అమెరికా పెద్ద పీట వేసింది! పాక్ ఆర్మీ ఛీఫ్ ఒకరికి వైట్ హౌజ్‌లో విందు ఇచ్చి గౌరవించడం ఇదే మొదటిసారి. ఇరాన్‌పై దాడులు చేసేందుకు పాక్ భూభాగాలు అమెరికాకు అవసరం. అదే సమయంలో ఇరాన్%-%పాకిస్థాన్ సరిహద్దుల్లో క్రియాశీలంగా ఉన్న వేర్పాటువాద శక్తులను నియంత్రించడం ఇస్లామాబాద్‌కు అవసరం. ఇరు దేశాలు తమ పరస్పర ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకే ఈ సమావేశం జరిగిందని భారత రక్షణ, దౌత్య వ్యవహారాల నిపుణులు కొందరు వ్యాఖ్యానించారు. వేర్పాటువాదం పెచ్చరిల్లుతున్న బెలూచిస్తాన్‌లోని అత్యంత విలువైన ఖనిజవనరులను అమెరికాకు అప్పగించేందుకు ఫీల్డ్ మార్షల్ మునీర్ ఒప్పందం కుదుర్చుకున్నారని వార్తలు వచ్చాయి.. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న దాడులను పాకిస్థాన్ విజయవంతంగా తనకు అనుకూలంగా మలుచుకున్నదన్న విషయంలో సందేహం లేదు. ఇప్పటికే చైనాతో భవబంధాలు ఏర్పర్చుకుని బలమైన రక్షణ, ఆర్థిక సహకారాన్ని పొందుతున్న పాకిస్తాన్‌ను అమెరికా కూడా హత్తుకుంటోందన్న చేదు నిజం భారతీయులకు జీర్ణించుకోలేనిదిగా మారింది. భారత్‌కు అమెరికా అత్యంత సన్నిహిత దేశమన్న విషయంలో ఎవరికైనా భ్రమలు ఉంటే ఈ పరిణామాల తర్వాత అవి చెదిరిపోయాయనే భావించవచ్చు. విచిత్రమేమంటే భారతదేశంలో నేరాలు, ఉగ్రవాదం పెరిగిపోతున్నందువల్ల ఆ దేశంలో ఉన్న, పనిచేస్తున్న అమెరికన్ పౌరులు, ఉద్యోగులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మహిళలు ఒంటరిగా ప్రయాణించకూడదని అమెరికా విదేశాంగ శాఖ తాజాగా తమ దేశస్తులకు హెచ్చరికలు పంపింది. భారతదేశంలో అత్యాచారాలు, నేరాలు పెరిగిపోతున్నాయని, ముఖ్యంగా పర్యాటక ప్రదేశాల్లో హింసాత్మక ఘటనలు, లైంగిక దాడులు జరిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. తన విధానాలకు అనుగుణంగా నడుచుకునేలా ఒత్తిడి చేసే క్రమంలోనే అమెరికా ఇలాంటి అడ్వైజరీలు జారీ చేస్తుందన్న విషయం సుస్పష్టం. ఈ పరిణామాల నేపథ్యంలో గత దశాబ్ద కాలంగా చైనాతో పాటు పొరుగు దేశాలన్నిటినీ విస్మరించి, వాటితో శత్రుత్వం కొని తెచ్చుకుని, అమెరికాకు స్నేహహస్తం చాచి, ఆ దేశ సారథ్యంలోని కూటముల్లో చేరి ఎనలేని ఆదరాభిమానాలు చూపిన భారతదేశం సాధించినదేమిటి? అన్న ప్రశ్న తలెత్తుతోంది. నిజానికి అమెరికాకు ఆప్తమిత్ర దేశమైన ఇజ్రాయిల్ పాలస్తీనియన్ సంస్థ హమాస్‌పై దారుణంగా దాడులు చేస్తున్నప్పుడు భారత్ మౌనం పాటించింది. గాజాలో శాశ్వతంగా కాల్పులు విరమించాలని, ప్రజలను ఆకలితో మరణించేలా చేయడం సరైంది కాదని ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో జూన్ 12న చేసిన తీర్మానాన్ని అమెరికా, ఇజ్రాయిల్ తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ తీర్మానానికి అనుకూలంగా 149 దేశాలు ఓటు వేస్తే భారతదేశం ఓటు వేయకుండా తప్పుకొంది. రెండు రోజుల తర్వాత షాంఘై సహకార సంస్థ సమావేశంలో ఇరాన్ సైనిక స్థావరాలపైనే కాక, ప్రజల నివాసాలపై కూడా ఇజ్రాయెల్ దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసినప్పుడు కూడా భారతదేశం ఓటింగ్‌లో పాల్గొనకుండా తప్పుకుంది. ఇలా తప్పించుకున్న ఏకైక దక్షిణాసియా దేశం భారత్ మాత్రమే! తాజాగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి 45 నిమిషాలు మాట్లాడారు.

ఆ సందర్భంగా చర్చలు, దౌత్యనీతి ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని మోదీ సలహా ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఇరాన్‌పై అమెరికా దాడుల విషయంలో భారత్ ఒక స్పష్టమైన వైఖరి తీసుకోదలుచుకోలేదని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. పోఖ్రాన్ సమయంలో భారతదేశం ఎదుర్కొన్న పరిస్థితినే నేడు ఇరాన్ ఎదుర్కొంటోంది. నాడు భారత్‌కు అనేక దేశాలు అండగా నిలిచాయి. కాని ఇవాళ భారత్ ఒక స్పష్టమైన వైఖరి తీసుకునేందుకు వెనుకాడుతోంది.. అని ఒక దౌత్యవేత్త వ్యాఖ్యానించారు. దీనివల్ల భారత్‌కు లభించిన ప్రయోజనమేమిటి? ‘ఇవాళ భారతదేశాన్ని, మన జాతీయ వాదాన్ని పటిష్ఠం చేసుకోవడం ఒక్కటే మార్గం. మన వెన్నుముక బలంగా ఉండాలి. ఎటువంటి ఒత్తిళ్లకూ లొంగకుండా, రాజీపడకుండా ఉండాలి’ అని రామ్ మాధవ్ పుస్తకావిష్కరణ సందర్భంగా ఉపరాష్ట్రపతి చెప్పారు. ‘బహుపక్ష వాదం క్షీణించిపోవడంతో పాటు సమాజాలను నడిపించే వ్యవస్థలు కూడా తుప్పుపట్టిపోతున్నాయి. ప్రజల హక్కులను పరిరక్షించగల సంస్థలు దెబ్బతిన్నాయి. ప్రజాస్వామ్య ప్రపంచాన్ని పనిచేయించే విధంగా తప్పొప్పులను బేరీజు వేసి సరిదిద్దుకునేలా చేయగల శక్తులు లేకుండాపోయాయి. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 75 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ అంతర్జాతీయ ఉదారవాద వ్యవస్థ అన్నది ఇప్పుడు మచ్చుకైనా కనపడడం లేదు అని ఈ సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి సురేశ్ ప్రభు, సీనియర్ కాంగ్రెస్ నేత మనీష్ తివారీతో పాటు పలువురు ప్రముఖులు వ్యాఖ్యానించారు. మన జాతీయ ప్రయోజనాలకు తగ్గట్లుగానే అంతర్జాతీయ దౌత్యనీతిని ఏర్పర్చుకోవాలని వారు వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు, లోకేశ్‌ను చూసి మిగతావారు నేర్చుకోవాలి:

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: “11 ఏళ్లుగా అనేక చోట్ల యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నా. కానీ, ఎక్కడాదాని అనుభూతి యోగా దే రోజు విశాఖలో వచ్చింది” అని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర కేబినెట్ భేటీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏపీ ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్రపై మాట్లాడారు. యోగా దినోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం అద్భుతంగా నిర్వహించిందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను మెచ్చుకున్నారు. చంద్రబాబు, లోకేశ్‌ను చూసి మిగతావారు నేర్చుకోవాలన్నారు. యోగాంధ్ర నిర్వహణపై నివేదిక ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. నివేదిక వచ్చాక మిగతా రాష్ట్రాలకు పంపించి స్టడీ చేయాలని చెబుతామన్నారు. యోగాంధ్ర విజయాన్ని అందరూ కేస్ స్టడీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆగ్రాలో అంతర్జాతీయ పొటాటో కేంద్రం ఏర్పాటు**

పుణె మెట్రో రైలు విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,626 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అలాగే, ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి రూ.5,940 కోట్లు కేటాయించింది. ఆగ్రాలో రూ.111.5 కోట్లతో అంతర్జాతీయ పొటాటో ప్రాంతీయ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## యోగాంధ్ర విజయాన్ని

### అందరూ కేస్ స్టడీ చేయాలి: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

**ఆగ్రాలో అంతర్జాతీయ పొటాటో కేంద్రం ఏర్పాటు**

పుణె మెట్రో రైలు విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,626 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అలాగే, ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి రూ.5,940 కోట్లు కేటాయించింది. ఆగ్రాలో రూ.111.5 కోట్లతో అంతర్జాతీయ పొటాటో ప్రాంతీయ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదు: శ్రీధర్‌బాబు ఆవేదన

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్రమంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## హైదరాబాద్‌లో బోనాలు..

### నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఆషాఢ మాసంలో ముందుగా నగరంలోని గోల్కొండ బోనాలు జూన్ 29న జులై 1, 2 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జులై 13, 14 తేదీల్లో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం బోనాలు, జులై 20న లాల్ దర్వాజా బోనాలు.. జులై 23న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు, మిగిలిన దేవాలయాల్లో ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు.

## కొనసాగుతోన్న ‘ఆపరేషన్ సింధు’..

ఇరాన్, ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయా దేశాల్లో ఉన్న భారతీయులను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ‘ఆపరేషన్ సింధు’ కొనసాగుతోంది.

ఢిల్లీ: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయా దేశాల్లో ఉన్న భారతీయులను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ‘ఆపరేషన్ సింధు’ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఇరాన్ నుంచి 2,858 మంది, ఇజ్రాయెల్ నుంచి 818 మందిని కేంద్రం స్వదేశానికి తీసుకొచ్చింది. రెండు దేశాల నుంచి వచ్చిన వారిలో 71 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారున్నారు. ఢిల్లీ నుంచి వారిని స్వస్థలాలకు పంపినట్లు అక్కడి ఏపీ భవన్ అధికారులు తెలిపారు. గత ఆరు రోజుల్లో వచ్చిన 71 మందిలో 28 మంది ఢిల్లీ విమానాశ్రయం నుంచి స్వస్థలాలకు వెళ్లారని, ఏడుగురు టీటీడీ ఉద్యోగులను ఆ సంస్థ అధికారులు తీసుకెళ్లినట్లు వెల్లడించింది. ఏపీ భవన్‌లో కొంత మంది ఆశ్రయం పొంది.. స్వస్థలాలకు వెళ్లినట్లు వివరించారు. ప్రస్తుతం ఏపీ భవన్‌లో ముగ్గురు మాత్రమే ఉన్నారని తెలిపారు.

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

కంపెనీల చట్టం 2013 ప్రకారం.. బనకచర్ల నిర్మాణం కోసం ఏపీ ‘జలహారతి కార్పోరేషన్ లిమిటెడ్’ పేరున ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసింది. విజయవాడ కేంద్రంగా ఈ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వరద జలాల నిర్వహణ, పోలవరం – బనకచర్ల నిర్మాణం, ఇతర ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఈ కార్పోరేషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది.

బనకచర్ల ప్రాజెక్టుపై అన్ని అధ్యయనాలు చేసిన తర్వాత ఈ కార్పోరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు జీవోలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అండర్ లో జలహారతి కార్పోరేషన్ ను విజయవాడలో ఏర్పాటు చేసేందుకు పర్మిషన్ ఇస్తున్నట్లు చీఫ్ ఇంజినీర్ కు ఉత్తర్వులు జారీ చేసింది.

బనకచర్ల నిర్మాణం అక్రమమని.. ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోమని తెలంగాణ ప్రభుత్వం పునరుద్ఘాటిస్తున్న సందర్భంలో ఏపీ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## అదనపు కలెక్టర్లు వారంలో రెండు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించాలి సీఎం రేవంత్ ఆదేశం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదుల నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్ల ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శుభాంశు రోదసియాత్రపై మోదీ స్పందన ఇదే..

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్రపై రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోదీ స్పందించారు.

యాక్సియం-4 (%ూఞఱశీఎ%-4) మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా (%ూస్త్రబఏష్ణుఅంశ్రు ౖూఞ్రుఐశ్రీఖ%) అంతరిక్ష యాత్రకు పయనమయ్యారు. ఆయన ఈ గ్రూప్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. దీనిపై తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము (%ఱఙతీశీజఙూఱ విజఏఎఅ%), ప్రధాని నరేంద్ర మోదీ లు స్పందించారు.

‘భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయిని సృష్టించారు. మీ ప్రయాణంపై దేశం మొత్తం సంతోషంగా, గర్వంగా ఉంది. మీరు, యాక్సియం-4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు ప్రపంచమంతా ఒకే కుటుంబమని నిరూపించారు. నాసా, ఇస్రో మధ్య శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ మిషన్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా. అక్కడ వ్యోమగాములు చేసే విస్తృత



ప్రయోగాలు శాస్త్రీయ అధ్యయనాలు, అంతరిక్ష యాత్రలకు ముందడుగుగా మారనున్నాయి’ అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఇక, భారత, హంగేరీ, పోలాండ్, యూఎస్ వ్యోమగాములతో కూడిన అంతరిక్ష మిషన్ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. ఈసందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్రలో నిలిచారన్నారు. కోట్లమంది భారతీయుల కలలు, కోరికలు, ఆకాంక్షలను ఆయన మోసుకెళ్లారని వెల్లడించారు.

నమస్తే ఇండియా.. మీరంతా నా వెంటే: అంతరిక్షం నుంచి శుభాంశు శుక్లా మెసేజ్

ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్‌సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) చేపట్టిన ఫాల్కన్ 9 రాకెట్ ప్రయోగం విజయవంతంగా అంతరిక్షంలోకి వెళ్లింది. కొన్ని నిమిషాల తర్వాత వీరు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విడిపోయి భూకక్ష్యలోకి ప్రవేశించింది. 28 గంటల ప్రయాణం తర్వాత.. గురువారం సాయంత్రం 4.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) వీరి వ్యోమనౌక ఐఎస్‌ఎస్‌తో అనుసంధానం అవుతుంది. ఐఎస్‌ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజుల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో అక్కడినుంచి ముచ్చటిస్తారు.

## ప్రభుత్వం నియంతగా మారితే.. ప్రజలే దాన్ని పడగొడతారు: అమిత్ షా

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన అత్యవసర పరిస్థితి జాతీయ అవసరం కాదని.. కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యతిరేక మనస్తత్వానికి అది ప్రతీక అని అమిత్ షా ఆరోపించారు. కేవలం తన పదవిని కాపాడుకోవడానికి మాత్రమే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1975, జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారన్నారు. ఆ సమయంలో దేశంలో పత్రికా స్వేచ్ఛను హరించివేశారని, న్యాయవ్యవస్థ చేతులు కట్టేశారని, సామాజిక కార్యకర్తలను జైళ్లలో బంధించారని షా పేర్కొన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడ్డారని తెలిపారు. ప్రభుత్వం నియంతలా మారినప్పుడు, దానిని పడగొట్టే శక్తి ప్రజలకు ఉంటుందని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తోందని షా అన్నారు.

అత్యవసర పరిస్థితి సమయంలో దేశంలోని ప్రజలు ఎన్నో హింసలు, బాధలు ఎదుర్కొన్నారని అమిత్ షా అన్నారు. అప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలను నేటితరానికి తెలియజేయడానికి భాజపా ప్రభుత్వం జూన్ 25ను ‘సంవిధాన్ హత్య దివస్’గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య రక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని అన్నారు. తద్వారా కాంగ్రెస్ వంటి నియంతృత్వ శక్తులు మళ్లీ అటువంటి భయానక సంఘటనలను పునరావృతం చేయకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు.

సరిగ్గా 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించారన్నారు.

# నిరుపేదలకు అండగా జయన్న ఫౌండేషన్




**జనసముద్రం న్యూస్ జూన్ 26 హుజురాబాద్**
హుజూరాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తాపీ మేస్త్రి సగర ఉప్పర కుటుంబానికి చెందిన కురిమిండ్ల నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఆ మరణ వార్త విన్న జయన్న పౌండేషన్ చైర్మన్ జైపాల్ రెడ్డి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యము మరియు 5వేల రూపాయలు కుటుంబానికి అందించడం జరిగింది.. జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా జయన్న ఫౌండేషన్ ఉంటుందని ప్రతి నిరుపేద కు నా వంతుగా సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు కొల్లూరి బుచ్చయ్య, కానిగంటి శ్రీనివాస్ ,కురుమిళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు

# చిట్యాల రైల్వే ట్రాక్ వద్ద యువకుడి ఆత్మహత్య



**జన సముద్రం నల్గొండ జూన్ 26**
నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో ఓ యువకుడు రైల్వే ట్రాక్ పై పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామంలో కలకలం రేపింది సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు అక్కడ చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# హుజురాబాద్ కి గర్వ కారణం




- జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన మేఘన, శివ సంతోషిని
- హుజూరాబాద్ హాకీ అసోసియేషన్ హర్షం

**జనసముద్రం న్యూస్ జూన్ 26 హుజూరాబాద్**
జులై 3 నుండి 14వ తేదీ వరకు ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో జరగనున్న 15వ హాకీ ఇండియా సబ్ జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ %-% 2025 టోర్నమెంట్ కోసం హుజూరాబాద్‌కు చెందిన తాళ్లపల్లి మేఘన, జంపాల శివ సంతోషిని జాతీయ సబ్ జూనియర్ ఉమెన్స్ హాకీ జట్టుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, కార్యదర్శి బోడిగే తిరుపతి, జిల్లా హాకీ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ సెక్రటరీ తారిక్ హైమద్ వీరిద్దరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపిక కావడం హుజూరాబాద్ క్రీడా రంగానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.మేఘన, శివ సంతోషినిల ప్రతిభను హాకీ అసోసియేషన్ సభ్యులు ప్రశంసించడమే కాక, భవిష్యత్‌లో వారు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి జిల్లా చైర్మన్ గా యేల్లంల శ్రీధర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.26) జనసముద్రం న్యూస్ మోటకొండూరు:-**
జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన యెల్లంల శ్రీధర్ రెడ్డిని నియమిస్తూ జాతీయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ యాసిన్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యెల్లంల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ డాక్టర్ మహ్మద్ యాసిన్,రాష్ట్ర చైర్మన్ బద్ధిబడిగ శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# కేతావత్ హన్నా నాయక్ మృతి బాధాకరం



**జన సముద్రం దేవరకొండ జూన్ 26**
హన్నా నాయక్ మృతి పార్టీకి తీరని లోటు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ చందంపేట మండలం యలమలమంద గ్రామ పంచాయతీ పరిధిలోని చౌటుట్లకు చెందిన కేతావత్ హన్నా నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం హన్నా నాయక్ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హన్నా నాయక్ మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు . హన్నా నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.హన్నా నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట సర్పంచుల మాజీ రాష్ట్ర కార్యదర్శి జర్పుల లోక్య నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ కేతావత్ నెహ్రూ, కేతావత్ రమేష్ నాయక్, రమావత్ తులిసీరం, వడత్య బాలు,వెంకటేష్,నాయకులు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ లపై దాడి చేయడం సిగ్గు చేటు

- కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి ని రాసినందుకే దాడులు చేస్తారా
- భౌతిక దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్



**జన సముద్రం న్యూస్ కొత్తగూడ (జూన్ 26)**
కొత్తగూడ :- ములుగు నియోజకవర్గ పరిధిలో ని తాడ్వాయి లో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సిగ్గు చేటని బిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ పేర్కొన్నారు. సమాజం లో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా విలేకరులపై భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. మంత్రి గా వున్నా సీతక్క ఘటన పై ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వున్నా జర్నలిజం వ్యవస్థపై బాధ్యతయుతంగా ఉండాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం అదృష్టంగా భావించాలి

- జే ఎన్ యు అసోసియేట్ ప్రొఫెసర్, తాళ్లపల్లి మహేందర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26**
మహబూబాబాద్ జిల్లా లో ప్రాథమికోన్నత పాఠశాల వేమునూర్ పూర్వ విద్యార్థి జవహర్ లాల్ నెహ్రూ అసోసియేట్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మహేందర్ వేమునూరు పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ స్టడీ మెటీరియల్ ను అందచేశారు. పాఠశాలకు ప్రింటర్ అందజేస్తామని చెప్పారు. విద్యార్థుల తో మాట్లాడుతూ నేను కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నాని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎంతో మంది గొప్పవారు అయ్యారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం అదృష్టం గా భావించాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి ఉపేందర్ మాట్లాడుతూ తాళ్లపల్లి మహేందర్ ఈ పాఠశాలలో చదువుకొని దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ప్రముఖ జె ఎన్ యు యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదగడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. ఇలాంటి వ్యక్తులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. మహేందర్ వారు చదువుకున్న పాఠశాల విద్యార్థులకు నవోదయ పుస్తకాలు అందజేయడం, ప్రింటర్ ఇస్తారని హామీ ఇవ్వడము పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.వీరు గతంలో పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు అభివృద్ధికి సహకరిస్తున్న మహేందర్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, వెంకటేశ్వర్లు, అశ్విని, సుచరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తుతో యువత బంగారు భవిష్యత్తుకు ముప్పు






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26**
మహబూబాబాద్ పట్టణ పరిధిలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన డ్రగ్స్ నియంత్రణ వారోత్సవంలో భాగంగా విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించిన - షీ టీం సిబ్బంది. మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల-మహబూబాబాద్ నందు నిర్వహించినటువంటి డ్రగ్స్ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమంను మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద నిర్వహించినారు. మత్తు పదార్థాలపై విద్యార్థుల భవిష్యత్తు మరియు బతుకులు చిత్తవుతున్నాయని ,యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటుందని, ఈ డ్రగ్స్ నివారణ వారోత్సవంలో భాగంగా ఈరోజు ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల యందు విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా ఎస్పీ సూచన మేరకు పెయింటింగ్ కాంపిటీషన్ పోటీలను నిర్వహించినారు. విద్యార్థులు ఆపద సమయంలో డయల్ 100 కు కాల్ చేయాడం ద్వారా పోలీస్ సహాయం పొందవచ్చని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. రాష్ట్ర పోలీసు వ్యవస్థ స్పెషల్ కోర్సులను ఏర్పాటుచేసి ఇటువంటి మాదక ద్రవ్యాలు రవాణా వినియోగం సాగు మొదలగున వాటిపై ప్రత్యేక నిగా ఉంచుతుంది. ఈ కేసుల్లో ఉన్నవారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. ఇటువంటి కేసుల్లో నిందితులకు 10 నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుంది. ఇలాంటి మాదకద్రవ్యాలు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులని వదిలేసి, సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు. ఒకసారి దీనికి బానిసలు అయిన తర్వాత ఈ మాదక ద్రవ్యాలను సంపాదించడానికి , ఎలాంటి అకృత్యాలను చేయడానికి అయినా వెనకాడరు. కావున విద్యార్థులందరూ ఇటువంటి మాదకద్రవ్యాల సేవనం ఉచ్చులో పడకుండా తమ భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించే చదువు పైన దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. గంజాయి ,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో వినియోగించిన రవాణా చేసిన ఉత్పత్తి చేసిన, ఇతరులను సేవించమని ప్రేరేపించిన కుట్ర అట్టి సమాచారాన్ని పోలీసులకి తెలపడం ద్వారా లేదా మన తెలంగాణ స్టేట్ మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదు జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1-844-289-0899 సమాచారం ఇవ్వాలని సూచించారు. దీనివలన మాదకద్రవ్యాల నిరోధాన్ని ఆపడంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అవగాహన కార్యక్రమం నందు గవర్నమెంట్ బాలుర హై స్కూల్ హెడ్మాస్టర్ సిరి నాయక్ సార్ మరియు అధ్యాపక బృందం మరియు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఉమెన్ సెల్ ఎస్సై ఆనందం గారు మరియు షీ టీం సిబ్బంది రమేష్ ,పార్వతి, సౌభాగ్య యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# లిస్టులోపేరు ఉన్న ఇల్లుదక్కని వికలాంగులు.

- తల్లిదండ్రులు లేని వికలాంగులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు.





**జన సముద్రం న్యూస్ జూన్ 25**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో సంతులాల్పోడు తండ పంచాయతీ ఎస్సీ కాలనీలో సోమవరపు నాగమణి సాయిల కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సోమవరపు నాగమణికి ఇల్లు మంజూరు అయినది లిస్టులో పేరు కూడా వచ్చింది అయినా ఫైనల్ గా ఇందిరమ్మ ఇండ్ల పట్టా ఇవ్వని అధికారులు నిరుపేదలైన సోమవారపు నాగమణి పూర్తిగా వికలాంగురాలు రెండు కాళ్లతో నడవలేని పరిస్థితిలో ఉంది మొదటిగా లిస్ట్ లో పేరు రావడం వల్ల ఇల్లు వచ్చిందని సంతోషంలో ఉన్నారు కానీ ఫైనల్ గా ఇందిరమ్మ ఇళ్ల పట్టా ఇవ్వకుండా లిస్టులో పేరు లేని వ్యక్తులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది ఇలా ఎందుకు జరిగిందని గ్రామ సెక్రటరీని అడిగి తెలుసుకోగా నాకు ఎటువంటి సంబంధం లేదు అది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులే సెలెక్ట్ చేశారని చెప్పడం జరిగిందని సాయి మాట్లాడారు దయచేసి అధికారులు స్పందించి మేమిద్దరం వికలాంగులుగా ఉన్నాం కాబట్టి మాకు తల్లిదండ్రులు కూడా లేరు కనుక తగిన న్యాయం చేయగలరని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై గ్రామ పెద్దలను వివరణ అడిగితే సాయి పేరు ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో ఉన్నది గాని అతని పేరు ఎవరు తొలగించారో మాకు కూడా అర్థం కాలేదు అని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని తెలియజేశారు.

# మెట్ పల్లి పట్టణం లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో మనుషు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.

**కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూన్ 26 (జన సముద్రం)**
మెట్ పల్లి పట్టణం లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 28,60000. లక్షల రూపాయల విలువ గల కోరుట్ల నియోజకవర్గ గ్రామ పట్టణ లకు చెందిన 52.లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు మాట్లాడుతూ సి ఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని పేదవారు అత్యవసర చికిత్స పొంది నా వారికి ఎంతో లబ్ధి చేకూరుస్తుందని ఇది నిరుపేద కుటుంబాలు అప్పుల బారిన పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇటువంటి కార్యక్రమంలో ఎక్కువ నిధులు కేటాయించిందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలు రైతులు ఆనందంగా ఉన్నారని సీఎం మహిళలకు ఉచిత ప్రయాణం నూతనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం రైతు భరోసా భూ భారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారంఎన్నో



పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలొ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్,మాజీ సర్పంచ్ బుడత సుదర్శన్, సింగరపు అశోక్, కల్లెడ గంగాధర్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్ మొగలి రాజేందర్,తోగిటి నాగరాజు,ఎట్టెం మల్లేశ్,పిట్టల వెంకటేష్,శ్రీనివాస్,రెండ్ల వెంకటేష్,కనుక దినేశ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఇంజినీరింగ్,లా కళాశాలలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

- ఈ రెండు కళాశాలలు 2025-26 ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశాలకు నిర్ణయం
- మోడల్ స్కూల్,కాలేజీ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం
- యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య

**జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్26:** తెలంగాణ ప్రభుత్వం హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల, కరీంనగర్ లో



శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో లా కళాశాల ఏర్పాటు చేయనుంది ఈ రెండు కళాశాలలు 2025-26 ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశాలకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాని కి పాలభిషేకం చేసారు.హుస్నాబాద్ లో ఏర్పాటు కానున్న ఇంజినీరింగ్ కళాశాల శాతవాహన విశ్వ విద్యాలయం పరిధిలో ఉంటుంది ఈ కళాశాలల ఏర్పాటు తో కరీంనగర్, హుస్నాబాద్, సైదాపూర్ ,చిగురుమామిడి మండలాల విద్యార్థులకు అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.సోమవారం నాడు కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల మరియు లా కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశాలకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కాలేజీ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు,అనంతరం విద్యార్థులకు స్వీట్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,అంబాల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఈర భీమ్ రాజ్, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల, చైతన్య,యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ, సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు, హింగే,శ్రీకాంత్, మండల యూత్ కార్యదర్శి, దాట్ల, శ్రీకాంత్, అంబాలా యువ రాజు,వంగ రవికుమార్,ఈర రాణా ప్రతాప్, గణేష్, నితీన్, మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలి

- రైతులకు ఆయిల్ పామ్ సాగు,లాభాలపై అవగాహన కల్పించాలి
- జిల్లాలోఎరువులు,సీడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలి, పర్టీలైజర్ షాప్ల తనిఖీ నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26**

మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి వ్యవసాయ, హార్టికల్చర్, సహకార శాఖ, ఫర్టిలైజర్స్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ హార్టికల్చర్ సహకార, సంఘాల బలోపేతం, రైతుల సౌకర్యార్థం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు, పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో



సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు, పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు, జిల్లాలో 4500 ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 542 ఎకరాల లక్ష్యం పూర్తి చేసామని మిగిలిన లక్ష్యాలను ఆగస్టు మాసంలోపు నెలవారీగా ప్రత్యేక కార్యచరణ చేపట్టి లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు, ఇప్పటికే క్షేత్రస్థాయిలో తనకి పూర్తయిన 2723 ఎకరాల విస్తీర్ణనాకి ప్రభుత్వం సూచించిన ప్రకారం రాయితీ మినహా సొమ్మును రైతుల నుండి డిడి రూపం సేకరించాలన్నారు, ప్రస్తుత పంటల విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా 9419.894, డీఏపీ 1299.2, ఎంఓపి 387.66, ఎస్ఎస్పి 830.2, కాంప్లెక్స్ 728264, మెట్రిక్ టన్నులు, నిలువలు సిద్ధంగా ఉన్నాయని రైతులు ఏలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు, ప్రతి వారం రోజులకు ఒకసారి ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించి స్టాకు రిజిస్టర్లను , ఈ పాస్ మిషన్లు సరిచూసుకోవాలన్నారు, ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని చూసుకోవాలన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల ఆధార్ ఈకేవైసి, అనుసంధానంతో ఫార్మర్ రిజిస్ట్రి పూర్తి చేయాలన్నారు, రైతుల సౌకర్యార్థం జిల్లాలో సహకార శాఖ ద్వారా (35) ఎరువుల దుకాణాల పాయింట్లు ప్రారంభించి సిద్ధంగా ఉంచామని, రైతుల అవసరాల కు అనుగుణంగా సరిపడా ఎరువులు నిలువలు గోడౌన్సులలో సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు, నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు, (రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు) అనే కార్యక్రమం ద్వారా ప్రతి అంశంలో వారికి అవగాహన కల్పించి ప్రచారం చేయాలన్నారు, ఆయిల్ పామ్ విస్తరణకు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ ఆయిల్ ఫెడ్ సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు అందరూ పరస్పర సహకారంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు, అంతరం ఉద్యాన దర్శని అనే బుక్కులు ఆవిష్కరించారు, ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి జి. మరియాన్న, ఎడిఎలు శ్రీనివాస్ రావు, మురళీ, విజయ్ చంద్ర, అన్ని మండలాల ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

- కోలా లక్ష్మీనారాయణ సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి



**కామేపల్లి జనసముద్రం జూన్ 26:** మండలంలో రైతాంగం అనేక సమస్యలతో ఉన్నారని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామేపల్లి తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ కామేపల్లి తాసిల్దార్ తో మాట్లాడుతూ......లి రైతాంగ సమస్యలు మండలంలో విపరీతంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందుల పట్ల అధికార యంత్రాంగం నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. అనేక రకాల నాసిరకం విత్తనాలు అమాయకులైన పేద ప్రజలను, రైతాంగాన్ని మోసం చేయడానికి ప్రైవేట్ కంపెనీలు దొడ్డి దారిన అమ్మకాలు చేస్తున్నారన్నారు. నకిలీ విత్తనాలు సరిగా మొలకెత్తక రెండుసార్లు, మూడుసార్లు విత్తనాలు పెట్టేటువంటి పరిస్థితి రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా అందించిన రైతు వ్యవసాయ పెట్టుబడి డబ్బులు బ్యాంకులవాళ్లు పాత రుణాలకే జమ చేసుకొని రైతాంగానికి ఇవ్వడం లేదన్నారు. ఆ డబ్బులను వెంటనే రైతాంగానికి ఇవ్వాలని, పాత రుణాలను మాఫీ చేయాలని బ్యాంకుల వాళ్ళు కొత్త రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గత సీజన్లో 4 ఎకరాల లోపు పంట పెట్టుబడి సహాయం వచ్చింది. నాలుగు ఎకరాలు పైబడిన రైతాంగానికి ఇంతవరకు రాలేదు. వాటిని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. రైతాంగం వ్యవసాయ భూములకు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ముచ్చర్ల గ్రామంలో కోమటికుంట, కట్టు వరకు వెళ్లే రైతులు రహదారి సౌకర్యం లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. కామేపల్లి మండలంలో సాగునీరు, తాగునీరు లేక వర్షాధారంగా సేద్యం చేస్తున్న రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నీరు సాగర్ కాలువ ఆయకట్టు ప్రాంతాలకే తరలించకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లు కామేపల్లి మండలంలో అన్ని గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతాంగం విత్తనాలు మొలకెత్తక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతాంగానికి పత్తి, మిర్చి, వరి మేలు రకమైన విత్తనాలను ప్రభుత్వమే ఉచితంగా అందించాలన్నారు. బ్యాంకులలో ఉన్న పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు. భూభారతి చట్టం ద్వారా రైతు సదస్సులు నిర్వహించిన ప్రభుత్వం సాదాబైనమా ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు లేని పేదలందరికీ, రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కామేపల్లి మండల నాయకులు ఆంగోతులాలు, సోమనబోయిన ఉపేందర్, కోలా అప్పారావు, గుగులోతు భీమ్ సింగ్, ఆంగోతు చిన్నా, జర్పల సామ్యా తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు పరిశీలించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.26) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ 8వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ 8వ వార్డులో నిర్మిస్తున్న పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించడం జరిగింది అని,రానున్న రోజుల్లో ప్రతి వార్డులోని వాడలను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి తప్పకుండ చేస్తానని,తెలుపుతూ సంబంధిత కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్ వాడాలని సూచిస్తూ పదవిలో ఉన్న లేకున్నా అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ హేమలత గోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చేందర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు నాగరాజు,నాయకులు గణేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట పట్టణం లో ట్రాఫిక్ నియంత్రణ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26**






మహబూబాబాద్ పట్టణ ప్రజలకు టౌన్ పోలీసు వారి సూచన. పట్టణం లో ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ఆదేశాల మేరకు, పట్టణం లోనీ ముత్యాలమ్మ సెంటర్, నెహ్రూ సెంటర్, ఇందిరాగాంధీ సెంటర్ శ్రీనివాస్ థియేటర్ సెంటర్ లలో వ్యాపార సముదాయాల ముందు నో పార్కింగ్ లైన్ పెయింటింగ్ వేయించిన మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి వాహన దారులు లైన్ లోపల మాత్రమే పార్కింగ్ చేసుకోవాలని సూచన. లైన్ బయట పెట్టిన వాహనాలకు ఫైన్ విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై నాగేశ్వర్ రావు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మానవ అక్రమ రవాణ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

**మహబుబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26**



మహబుబాబాద్ మండలం జమాండ్లపలి గ్రామంలో ఎఫ్ ఎమ్ ఎమ్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా మండల కో ఆర్డినేటర్ లు శిరీష,సమర మానవ అక్రమ రవాణ, బాల్య వివాహలు, బాలికల పై జరిగే లైంగిక దాడులు, గృహహింస, సోషల్ మీడియాలో జరిగే మోసాలు, టోల్ ఫ్రీ నెంబర్ 100,1098,181,1930 గురించి వివరించటం జరిగింది ఈ కార్యక్రమం లో ఏం ఏస్ డెబ్యూ విద్యార్థులు,మహిళలు, పురుషులు, పాల్గొన్నారు..



# కీసర ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**జనసముద్రం న్యూస్ కీసర ప్రతినిధి**

కీసర ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని కరపత్రాలు పెట్టారు. కారు నడిపే వాళ్ళు తప్పక సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్ గమనించే ప్రయాణించాలన్నారు.

# కప్పల రాజేష్ పై దాడిని ఖండించిన కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు దారా నవీన్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.26) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:-**



తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కప్పల రాజేష్ పై దాడిని కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు దారా నవీన్ ఖండించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు దారా నవీన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న వారిని ప్రశ్నించిన రాజేష్ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- బి విజయ సారథి సాదుల శ్రీనివాస్




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26**

మహబూబాబాద్ జిల్లా ఆర్టీసీ ఉద్యమ కేసులో భాగంగా కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు ఆర్టీసీ కార్మికులు నాడు ఆర్టీసీ కార్మికులు వామపక్ష పార్టీలు చేసిన ఉద్యమంలో భాగంగా నేడు కోర్టు కు హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారది రెడ్డి, జగ్గన్న,పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, సమ్మెట రాజమౌళి, నాగయ్య, శ్రీలత, రమాదేవిహాజరయ్యారు ఈ సందర్భంగా బి. విజయ సారథి, సాదుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ నాడు ఉద్యమ కారులపై అక్రమంగా కెసిఆర్ పెట్టిన అక్రమ కేసులను కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి అక్రమ కేసులు ఎత్తి వేయాలని అన్నారు, నాడు కెసిఆర్ నియంత్రత్వ పాలన వలన ఆర్టీసీ కార్మికులు చనిపోయారు అన్నారు, వందలాది మంది వామపక్ష పార్టీ నేతల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలన్నారు

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

- ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న సంక్షేమ పథకాలు.
- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య.

మహేశ్వరం, జూన్ 25, జనసముద్రం న్యూస్:
రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ధ్యేయమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసాను రైతుల అకౌంట్ల లో జమ చేయడాన్ని హర్షం వ్యక్తపరుస్తూ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్



అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన గాని సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు బంధును వారే వేసినట్టు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను కట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పాలనను అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలుపరచడం జరుగుతుందని ప్రజలు, రైతులు ఆలోచించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నరసింహ, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఆవుల యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బిక్షపతి, జావేద్, శివగల్ల యాదయ్య, నాయకులు శివ, నేనా వత్ రాజు నాయక్, పాండు నాయక్, దోమ శ్రీనివాస్ రెడ్డి, రాములు, పరమేష్, గదకూటి జంగయ్య, సేవియా నాయక్, అంధ్యా నాయక్, చంద్రమోహన్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలి

- అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీ బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీయాలి
- బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుంటే యుద్ధమే,రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం
- పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.26) జనసముద్రం న్యూస్ రామన్నపేట:–
పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి.అసెంబ్లీలో చేసిన బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీయాలన్నారు రామన్నపేట సుభాష్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామన్నారు అలాగే కామారెడ్డి డిక్లరేషన్ హామీను అమలు చేయాలి లేకుంటే యుద్ధమే ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు.60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే,ఎంపిలు మీరే,మంత్రులు మీరే,ముఖ్యమంత్రి మీరే,బీసీలు సర్పంచులు,ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు అయితే



గిట్ల ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు.రాజ్యాంగంలోని 253 డి6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు ఖరారు చేసుకోవచ్చని,ఉన్న బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు.పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70% అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు.హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు.తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ లీడర్లను బట్టలు ఇప్పించి ఉరికించి కొట్టింది మరువకురి మల్లాది రిపీట్ కావొద్దు అంటే,బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తామని,రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని,అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు.ఇప్పటికైనా అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లుకు జీవో తీసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం,మహిపాల్ రెడ్డి,మోట నవీన్ కుమార్,పులిగిల్ల కృష్ణయ్య,ఆకిటి శివ,మోటి శివ,సాయి,మల్లేష్,విష్ణుమూర్తి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రోల్లవాగు ప్రాజెక్ట్ కు నిరంతరం కృషి చేస్తా జగిత్యాల శాసన సభ్యులు

జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్
బీర్పూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయలను, 50మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 50 లక్షల 5వేల రూపాయల విలువగల చెక్కులను బీర్ పూర్ మండల రైతు వేదికలో పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రోల్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి చేస్తా అటవీ పర్యావరణ అనుమతుల విషయం లో ఆలస్యం కారణం. రాష్ట్ర,కేంద్ర స్థాయి ఉన్నత స్థాయి అటవీ అధికారులు సువర్ణ,త్రినాథ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది... ఎంపీ అరవింద్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఇరిగేషన్ డిఈ,ఈఈ రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ సెక్రటరీ రవి నాయక్ ఐఏఎస్ ను కలిశారనీ,త్వరలో



స్పష్టత వస్తుందని అన్నారు. సీక్,సిఈఐఎఎ అనుమతులు కావాలని అన్నారు. కనీస పరిజ్ఞానం లేకుండా కొందరు కావాలని రోల్లవాగు ప్రాజెక్ట్ పై రాజకీయం చేస్తున్నారని, రోల్లవాగు పూర్తి కోసం, రైతులకు న్యాయం కోసం కృషి చేస్తున్నామని ప్రజలు గమనించాలని కోరారు. బీర్పూర్ మండలానికి నాణ్యమైన వైద్యం కోసం 1 కోటి 50 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం బాలికల కోసం కస్తూర్బా గాంధీ విద్యాలయం మంజూరు చేయటం జరిగింది. శాశ్వత భవన నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరు కు కృషి చేస్తానని అన్నారు. బీర్ పూర్ మండలం లో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం. రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాలకు మంజూరుకు కృషి చేస్తాం.. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి సంక్షేమం నిరంతరం కొనసాగుతుంది. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళ సంఘాల ఆధ్వర్యంలో రూపొందుతున్నాయి. మహిళ సంఘాల ఆర్థిక బలోపేతంకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గురుకుల విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం కోసం హాస్టల్ లలో డైట్ ఛార్జీలను పెంచడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో Kdcc జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,ఎమ్మార్వో సుజాత,ఎంపీడీవో లచ్చాలు, పాక్స్ చైర్మన్ నవీన్ రావు,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఉప సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ తోనే పార్టీ బలోపేతం

- యువజన కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా
యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక వంటిదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీల్ జావేద్, యువజన కాం గ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. స్థానిక సంకల్ప్ హోటల్లో నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటానికి దిశా నిర్దేశం చేస్తూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు



వివరించాలని యువజన కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు. యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ కష్టపడిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకి అండగా ఉంటారని హామీ ఇస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంతవరకు యువతకి ఎక్కువ టికెట్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడం సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, యువజన కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ దుబ్బాక చంద్రిక, జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగూరి బాలు, భువనగిరి మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, నాయకులు లకావత్ సురేష్, బొల్లెపల్లి జానకిరామ్ ఉన్నారు.

# అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం .. యువకుడి మృతి



కామేపల్లి జనసముద్రం జూన్ 26:
మండలం మద్రిగూడెంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం బీభత్సం సృష్టించింది. ఇద్దరు యువకులు బైక్ మీద వెళ్తుండగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు అక్కడకక్కడే మృతి చెందగా.. మరో యువకుడికి గాయాలయ్యాయి. వివరాలు, నిన్నటి రోజుడత మంగళవారం రాం అందం 01:00 గంటల సమ లో) కారేపల్లి మండలం భాగ్యనగర్ తండ గ్రామం చెందిన వాలకు డోత్. సాయి కుమార్, (22), లంబాడి, అనునతను మరియు అతని స్నేహితుడు భూక్య, సాయంకుమార్ లు కలిసి ఖమ్మం నుండి పల్సర్ పై భాగ్య నగర్ తండాలు వస్తాండగా మార్గమధ్యల కామేపల్లి కుండలంలోని మద్రి గూడెం గ్రాము శివారుకు వచ్చేసరికి, ఎదురుగా గుర్తు తెలియని వాహనం అతి వేగంగా, అజాగత్తగా వఖి, పలుర్లైకను గ్రుడ్లగా, వాంకుడోత్. సాయికుమార్ తీవ్ర గాయాలను అక్కడి చనిపోగా, భూరిక సాయి కుమా రక గాయాలయ నాయని చికిత్స పొందుతున్నా వాంకుజాత్. రవి చిన్నా ఈ రోజు ఇచ్చి ఫిర్యాదు చెయ్యగా కామేపల్లి బి. సాయికుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి జరప్తు చేయుచున్నారు.

# ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కాల్వలు చెక్ డాం నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కుంభం వినతి....



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని జలసౌదాలో ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలిసి భువనగిరి నియోజకవర్గంలోని బీబీనగర్, భువనగిరి మండలాలకు సంబందించిన బోల్లేపల్లి కాలువ, వలిగొండ మండలానికి సంబందించిన బీమలింగం కాలువ, మరియు పోచంపల్లి మండలానికి సంబందించిన అలీనగర్ కాలువల మరమ్మత్తులకు 30కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. చిన్నేరు వాగుపై ఉన్న మాదారం, వడపర్తి, అనాజీపురం, బోల్లేపల్లి వద్ద చెక్ డ్యాముల నిర్మాణం కోసం 25 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. మూసీ వాగుకు సంబందించిన అన్ని ఫీడర్ కాలువల యందు గుర్రుపు డెక్క ఆకు తొలగించుటకు మరియు నిర్వాహణకు ప్రతీ సంవత్సరం 1కోటి 20లక్షల బడ్జెట్ కేటాయించాలని కోరారు..

# మన మెట్‌పల్లి యాప్ ని ప్రారంభించిన జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.





( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా )
జగిత్యాల జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కలిసి.మన మెట్‌పల్లి. యాప్‌ను ప్రారంభించి, యువత తీసుకున్న మంచి ప్రయత్నాన్ని ప్రశంసించారు ఈ యాప్‌ను మెట్‌పల్లి యువత గంగుల సాయి మాధవ్, రెగుంట శరత్, కోయల్కర్ అజయ్ కుమార్, రాజోజి జయదీప్, చెర్లపల్లి యువరాజ్ సంకల్పంతో అభివృద్ధి చేశారు. బస్ టైంలు, షాపులు, ఆర్డర్లు, టౌన్ మ్యాప్, ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, అప్డేట్లు. అన్నీ ఒకేచోట గూగుల్ ప్లే స్టోర్ లో "మన మెట్టుపల్లి. యాప్ అందుబాటులో ఉంది. త్వరలో మరిన్ని ఫీచర్లు రాబోతున్నాయి క్రింది లింక్ ద్వారా అప్లికేషన్ డౌన్ లోడ్ చెసుకోవచ్చని తెలిపారు.

# ఘనంగా కొరిమీల్ల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.26) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం నెమరగోముల (బాగ్దాయర) గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు కొరిమీల్ల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొరిమీల్ల చిన్న కృష్ణారెడ్డి,గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుంచారపు సాయి కుమార్,నాయకులు మెట్టు శ్రీకాంత్ రెడ్డి,పోగాకు మల్లేష్,వంగూరి సురేష్ యాదవ్,గొట్టిముక్కల పెద్ద నరేందర్ రెడ్డి,కొరిమీల్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల వృత్తుల వస్తూ ప్రదర్శనశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ సీ ఎం.





జనసముద్రం న్యూస్
బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద హెచ్ఎండిఏ గ్రౌండ్ బీసీ కుల వృత్తుల వస్తూ ప్రదర్శనశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు వాకిటి శ్రీహరి,పొన్నం ప్రభాకర్ కలిసి పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సందర్భంగా చేతి వృత్తులు వారి మట్టి కుండలు కప్స్,బాటిల్స్, మేధరబుట్టలు,చేనేత వస్త్రాలు,పూసల వస్తువులు,రాగి పాత్రలు, ఐరన్,గొడ్డళ్లు,కత్తులు తదితర స్టాల్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం

- కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్



వెల్దండ,జూన్,26(జనసముద్రం న్యూస్)
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయమని కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభి వృద్ధి చెందుతుందని అన్నారు.వెల్దండ మండ లంలో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటామని దిమా వ్యక్తం చేశారు.

# హనుమకొండ జిల్లా జంగమ సమాజ కార్యవర్గ సమావేశం

- శ్రీ సిద్ధాంతి మఠం సదానిరంజన్ అధ్యక్షతన సమావేశం
- అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త
- వర్కింగ్ ప్రెసిడెంట్ కోకిల వాయి మఠం సురేష్ బాబు



**జనసముద్రం న్యూస్ 26 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయం(శివాలయం)నందు శ్రీ విశ్వవాసు నామ సంవత్సరం జేష్ఠ అమావాస్య రోజున హనుమకొండ జిల్లా జంగమ సమాజ సంఘం కార్యవర్గ సమావేశం శ్రీ సిద్ధాంతి మఠం సదానిరంజన్ హనుమకొండ జిల్లా ప్రచార కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా జంగమ సమాజ అధ్యక్షులు గురుమూర్తి గురుదత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోగిలవాయి మఠం సురేష్ బాబు విచ్చేసి సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క సభ్యుడు భాగస్వామ్యం కావాలని జంగమ సమాజ సభ్యులకు అన్ని విధాల సంఘం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని, సంఘ సభ్యులు అందరూ కూడా సంఘానికి అన్ని విధములుగా సహాయ సహకారములు అందించాలని అలాగే జంగమ సమాజ భవనము నిర్మాణం కోసం భూమి సేకరణ గురించి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ స్థానిక ఎమ్మెల్యే నాగరాజ్ కు వినతిపత్రం ఇచ్చుట గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త, వర్కింగ్ ప్రెసిడెంట్ కోవెలవాయి మఠం సురేష్ ఉపాధ్యక్షులు కీసరి వీరన్న, ప్రధాన కార్యదర్శి గణేష్ , గౌరవ సలహాదారు జి డబ్ల్యూఎంసి 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, సహాయ కోశాధికారి భద్రదేవ, ప్రచార కార్యదర్శి సిద్ధాంతి మఠం సదానిరంజన్ సంగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం స్వామివారి పూజా కార్యక్రమంతో తీర్థప్రసాద వితరణతో ముగించుకోవడం జరిగింది.

# మాదక ద్రవ్యాలు వలన జరిగే నష్టాలపై అవగాహన కల్పించిన మధిర రూరల్ సీఐ మధు, ఎస్ ఐ లక్ష్మీ భార్గవి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 25,**
మధిర మండలం దెందుకూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిధులుగా రూరల్ సీఐ మధు ఎస్ ఐ లక్ష్మీ భార్గవి గారు పాల్గొని మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేయాలని మరియు వాటి వాడకం వలన జరిగే నష్టాలను విద్యార్థిని విద్యార్థులుకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు, ఈ సమావేశంలో ఎస్ ఐ లక్ష్మీ భార్గవి గారు మాట్లాడుతూ నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులు కావడంతో దేశ భవిష్యత్తు నాశనం అవుతోందని, దీనిని గుర్తించి వీటివలన కలిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. సి ఐ మధు గారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అత్యంత కఠినంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశిం చిందని, మాదక ద్రవ్యాల రవాణా,సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంకా దీనిలోని వైద్య ఆరోగ్య శాఖ వారు భాగమయ్యి అరికట్టాలని వైద్యారోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఎక్కడైనా గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తరణ అధికారులతో తనిఖీ చేయించాలని, మారుమూల గ్రామాలు, బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజా యి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులును టీచర్స్ ను గ్రామస్తులును . కోరారు, మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు . ఉపాద్యాయులును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మధు గారు ఎస్ ఐ లక్ష్మీ భార్గవి గారు ఇంకా పోలీసు సిబ్బంది వారితో పాటు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్





**కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూన్ 26 (జన సముద్రం)మెట్ పల్లి:**
వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. %బూ% ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5%ం% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5%ం% ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సురేష్ బాబుకి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.కమ్యూనిటీ పొలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ గారు మొక్క ను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు ,DCRB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సి .ఐ సురేష్ బాబు ఎస్సై లు శ్రీకాంత్ శ్యామ్ రాజ్,నవీన్, రామచంద్రం, సుప్రియ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# చలో ఇందూరు



**కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూన్ 26 (జన సముద్రం)**
మెట్ పల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ రఘు బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈనెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి వర్యులు అని అమిత్ షా వస్తున్నారని ప్రారంభం అనంతరం పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్ లో రైతు సమ్మేళనం బహిరంగ సభలో పాల్గొంటారని నియోజకవర్గ రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖా మంత్రి వర్యులు అమిత్ షా,ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కోరుట్ల నియోజకవర్గం రైతుల పక్షాన,ప్రజల పక్షాన, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్ ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి జిల్లా నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ ఇల్లెందుల శ్రీనివాస్ గుంటుక సదాశివ తుకారాం గౌడ్ ముత్యాలవెంకట్ రెడ్డి దొనికెళ్ళ నవీన్ పీసు రాజేందర్ రెడ్డి తీగల శ్రీధర్ రెడ్డి మండల అధ్యక్షులు బొడ్ల రమేష్ కొమ్ముల రాజుపాల్ రెడ్డి బాయ్ లింగారెడ్డి గోపిడి శ్రీనివాస్ రెడ్డి పంచారి విజయ్ బింగి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్ గోపి ప్రశాంత్ సుంచు రణధీర్ లవంగ శివ భూమివినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన వైద్యం అందించండి ఎస్ కే గ్రూప్ చైర్మన్ జె కృష్ణ



**జనసముద్రం న్యూస్ జూన్ 26 (ఖానాపూర్ నియోజకవర్గం)**
అదిలాబాద్ లోని తల మడుగు మండలం ఉండం వద్ద ఆటో ప్రమాదంలో గాయపడిన కేజీబీవీ ఉపాధ్యాయులను ఎస్.కె గ్రూప్ చైర్మన్ జె కృష్ణ రిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైల్ సింగ్ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ప్రమాదానికి గల కారణాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరువైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. గాయాలు అయినవారుఎలాంటి ఆందోళన చెందకుండా అందరికీ మెరుగైన వైద్యం అందిస్తామని ఎస్ కె గ్రూప్ చైర్మన్ జె కృష్ణ బాధితులకు భరోసా ఇచ్చారు. వారి వెంట ఎస్ కె గ్రూప్ సభ్యులు ఉన్నారు.

## ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త అమానుష సంఘటనలపై పరిశీలన



**జన సముద్రం న్యూస్ జూన్ 26 (ఖానాపూర్ నియోజకవర్గం)**
గుడిహత్నూర్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీలింగ్ ఫ్యాన్ ఊడి పసికందు పై పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది ఈ ఘటనపై విచారణ జరిపినందుకు ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కుష్బూ గుప్త ఆరోగ్య కేంద్ర సిబ్బందిని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరుత్వం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారికి సూచించారు.

## కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. అశోక్ కుమార్ ఐపిఎస్.





**( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా )**
జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించి జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐ పీ ఎస్ తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సురేష్ బాబుకి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.కమ్యూనిటీ పొలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ అశోక్ కుమార్ మొక్క ను నాటడం జరిగింది. కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు , డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సి .ఐ సురేష్ బాబు ఎస్సై లు శ్రీకాంత్, శ్యామ్ రాజ్,నవీన్, రామచంద్రం, సుప్రియ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయునికి డాక్టరేట్



**జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
జగిత్యాల జిల్లా సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినారు అనంతుల రవీందర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా పిఆర్టి యుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అభినందించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను అందజేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.



**జనసముద్రం జమ్మికుంట న్యూస్: 26 జూన్**
తేదీ: 25 -6 -2025 రోజున జమ్మికుంట (టౌన్) ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ ఆకుల సదానందం తండ్రి రామయ్య అను అతడు జమ్మికుంటలో పోగొట్టుకున్న తన వన్ ప్లస్ మొబైల్ మరియు కోడిపాక సురేష్ తండ్రి రమేష్ అను అతడు నాగం పేటలో తన రెడ్మీ 9 ప్రో మొబైల్స్ ను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ ని సంప్రదించగా వారి యొక్క ఫోన్ల IMEA Number ద్వారా CEIR PORTALం ద్వారా వారి యొక్క మొబైల్ ని పట్టుకొని బాధితులకి అందించడం జరిగింది. కావున ఎవరైనా తన మొబైల్ ఫోన్స్ ని పోగొట్టుకున్నప్పుడు వెంటనే CEIR PORTAL లో అప్లోడ్ చేపించుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ గారు సూచించారు.

## పాఠశాల మైదానాన్ని శుభ్రపరిచిన కాంగ్రెస్ నాయకులు.



**(జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా)**
జగిత్యాల జిల్లా ధర్మపురి. నేరెళ్ల జిల్లాపరిషత్ పాఠశాల మైదానాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసారపు బాలగౌడ్ , మండల అధికార ప్రతినిధి జాజాల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం శుభ్రపరిచారు. విశాలమైన మైదానంలో దట్టంగా పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా తమ స్వంత ఖర్చులతో తొలగించారు. వర్షాకాలం కావడంతో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఏపుగా పెరిగిన గడ్డితో అత్యంత ఇబ్బందికరంగా ఉన్న మైదానాన్ని శుభ్రపరచడాన్ని ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్తులు అభినందించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం 26 జూన్.2025

# చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు

**కదిరి,జన సముద్రం న్యూస్,జూన్ 26:-**

దేశంలో ఎమర్జెన్సీ పాలనకు నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1975 జూన్ 25 నుండి 21 నెలలపాటుఎమర్జెన్సీపాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశ ప్రజల గొంతును నొక్కేశారు.
కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమెర్జెన్సీ పాలన ఓ నిదర్శనం. అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్దంగా ఎన్ని అడ్డదారులైన తొక్కేందుకు,చివరకు ప్రజల ప్రాణాలను తీసేందుకు, ప్రజ్వాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడదనే దానికి ఎమర్జెన్సీ పాలనే ఓ ఉదాహరణ.ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రతిపక్ష నాయకులను,ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, జనసంఘ్ నాయకులను మీసా కింద జైళ్లలో పెట్టారు.పత్రికలపై సెన్సార్ విధించారు.పౌరుల ప్రాథమికహక్కులనుహరించారు.మానవ హక్కులను, స్వేచ్ఛను హరించి వేశారు.ప్రశ్నించిన ఎంపీల సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే.తెలుగు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన డీఎస్పీ రెడ్డి,జంగారెడ్డి, వి.రామారావు,జూపూడి యజ్ఞ నారాయణ,పీవీ చలపతిరావు,వెంకయ్యనాయుడు,సీహెచ్విద్యాసాగర్ రావు,ఇంద్రసేనా రెడ్డి,అశోక్ యాదవ్ తదితర ఏబీవీపీ,జనసంఘ్ కార్యకర్తలతో పాటు చాలా



మంది సంఘ్ పరివార్ కార్యకర్తలను అరెస్ట్ చేసిన చరిత్ర కాంగ్రెస్ దే.ఎమెర్జెన్సీ కాలంలో సంజయ్ గాంధీ బృందం చేసిన అరాచకాలకు అంతులేదు.
ఎమర్జెన్సీ పాలనతో విసిగిన ప్రజలు కాంగ్రెస్ ను ఓడించినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాకపోవడం సిగ్గు చేటు.కేంద్రంలో అధికారంలో ఉన్నంత కాలం రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కాంగ్రెస్ కూలదోసింది.1947 నుంచి 2014 వరకు రాష్ట్రాల్లోనిప్రతిపక్షపార్టీలప్రభుత్వాన్నికూలదోసేందుకు కాంగ్రెస్ ఏకంగా 90 సార్లు ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేసింది.అబద్ధాలను ప్రజల్లోకి ప్రచారం చేయడం,ఎన్నికల యంత్రాంగంపై నిరాధారఆరోపణలు,మైనారిటీలబుజ్జగింపు,ఓటుబ్యాంకు రాజకీయాలు,విభజన రాజకీయాలు,ఎన్నికల హింస, ఓటర్లను ప్రలోభ పెట్టడం, రాజ్యాంగం దాని సూత్రాల పట్ల గౌరవం లేకపోవడం వంటివి కాంగ్రెస్ లక్షణాలు...బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తారుమారు చేస్తుందని,రిజర్వేషన్లను నాశనం చేస్తుందని,ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేసి ఓట్లు పొందాలని చూసిన కాంగ్రెస్ కు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఆ పార్టీ నేతలు మారలేదు.ఈ విషయంలో రాహుల్ గాంధీనానమ్మఇందిరాగాంధీనిమించిపోయారు.భారతదేశాన్ని అస్థిరపరచడంలో,బలహీన పరచడంలో విదేశీ శక్తుల పాత్ర ఉందనే సాకుతో అధికారాన్ని నిలుపుకునేందుకు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధిస్తే...అధికారం కోసం ఆయన మనవడు రాహుల్ గాంధీ వివిధ దేశాల్లో పర్యటిస్తూ 'ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది' అనే ముసుగులో భారత్ లో పాశ్చాత్య దేశాల జోక్యం అవసరమంటూ నిస్సిగ్గుగా వేడుకుని దేశ ప్రతిష్టను దెబ్బతీసేందుకు యత్నించారు.ఇకనైనా కాంగ్రెస్ కుటిల రాజకీయాలను,చీకటి ఒప్పందాలను వీడి ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడాలి. పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాసమస్యలపై అర్ధవంతంగా చర్చ జరిగేందుకు సహకరించాలి.వాటికి పరిష్కార మార్గాలను సూచించాలని కోరుతున్నామన్నారు.

# పచ్చి రొట్టి ఎరువులు వాడకంతో భూమి సారవంతం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 26:**

ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లి, బోగేపల్లి గ్రామంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం బుధవారం వ్యవసాయ అధికారి ఎన్ . మంజుల రాణి నిర్వహించడం జరిగింది.
వ్యవసాయ అధికారి మాట్లాడుతూ,ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం ఉంది ,కాబట్టి భూమి సారం పెంచే పద్ధతులు ఐన " పచ్చిరొట్ట ఎరువులు సాగు చేసి భూమిలో కలియ దున్నడం వలన నేల సారం పెంచవచ్చు అని అంతే కాకుండా వరి సాగు చేసే రైతులు వరి నాటే సమయం లో నారు కొసలు త్రుంచి నాటడం వలన కాండం తొలుచు పురుగు నీ నివారించ వచ్చును అని తెలియజేశారు. రసం పీల్చు పురుగు నివారణకు పసుపు రంగు పళ్ళాలు



పెట్టడం వలన పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును అని వివరించారు. పసుపు పంట సాగు చేసే రైతులు ట్రైకోడెర్మా విరిడి తో విత్తన శుద్ధి చేసుకోవడం వలన భూమి ద్వారా మరియు విత్తనం ద్వారా వచ్చే తెగుళ్లను నివారించ వచ్చును . గణజీవామృతం తయారుచేసుకొని భూమిలో వేసుకోవడం ద్వారా నేల సారం పెరిగి దిగుబడి పెరుగుతుంది అని తెలియ జేయడం జరిగింది.చీనీ నిమ్మ సాగు చేసే రైతులు మొక్కలలో మైక్రోన్యూట్రియెంట్ డెఫిషియన్సీ రాకుండా కొత్త చిగురు వచ్చే సమయం లో ఫార్ములా 4,6 లీటర్ నీటికి 2.5 గ్రాములు వేసి పిచికారీ చేసుకోవాలి అని ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి నీ పశువుల ఎరువులో కలిపి మొక్క దగ్గర భూమిలో వేయాలని రైతులకు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో ఎం ఏ ఓ ఎన్. మంజుల రాణి ఏఈఓ ఎస్ ప్రభాకర్ రెడ్డి, జయలక్ష్మి వి ఏ ఏ పద్మజ ఏపీ సీ ఎన్ ఎఫ్ స్టాఫ్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఎస్వీఆర్ అండ్ కృష్ణవేణి విద్యా సంస్థల ఆధ్వర్యంలో జరుగనున్న ఉచిత కంటి మరియు ఇతర సమస్యల వైద్య పరీక్ష శిబిరం

**జనసముద్రంన్యూస్ , జూన్ 26, మాచర్ల**

మాచర్ల పట్టణం లో 28.6.2025 నుండి 29.6.2025 వరకు కృష్ణవేణి అండ్ ఎస్వీఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం4గం.ల వరకు శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్ అండ్ పంచకర్మ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే కంటి చికిత్స లైన కంటి మచ్చల క్షీణత, ఆప్టిక్ న్యూరోపతి, కంటి నీటి కానులు, దూర దృష్టి లోపం, సమీప దృష్టి లోపం, నిరంతర పొడి కన్నుల కండ్ల కలలు మరియు సాధారణ చికిత్సలైన కీళ్ళవాతం, కీళ్ళు క్షీణించటం, వెన్నెముక సంబంధిత సమస్యలు, జ్ఞానాపకశక్తి సమస్యలు, వెన్ను నరాల నొప్పి, ఉబ్బిన నరాలు మొదలగు వాటికి ఉచితంగా



పరీక్షలు చేయబడును. బ్రాంచ్ ఇన్చార్జి..పవన్ కుమాఖీ, డాక్టర్ సి.ఎన్.కృష్ణదాస్. ఈ శిబిరం మాచర్ల పట్టణంలోని ఎస్వీఆర్ డిగ్రీ కాలేజీ, ఆర్టీసీ




బస్టాండ్ ఎదురుగా ఎమ్.జి.ఎమ్ కాంప్లెక్స్ లో జరుగును. మరిన్ని వివరాలకు 7034020977 , 7034020877 నెంబర్ లలో సంప్రదించగలరు.

# ముందుగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు గౌరవ స్వాగతం పలికిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.జూన్.25.**

కృష్ణ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొన్న.గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
మంత్రులు నారా లోకేష్, ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్,మంత్రి కొల్లు రవీంద్ర,సహచార ఎమ్మెల్యేలు, అధికార ప్రముఖులతో కలిసి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే
ముందుగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు గౌరవ స్వాగతం పలికిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రాము
కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని కృష్ణ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన గవర్నర్ నజీర్.
యూనివర్సిటీ వద్ద ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల నారాయణరావు.... అధికార ప్రముఖులతో కలిసి గవర్నర్ నజీర్ కు అభివాదాలు చేస్తూ స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాము.
ఎంతో ఘనంగా జరుగుతున్న కృష్ణ యూనివర్సిటీ స్నాతకొచ్చవ వేడుకలో పాల్గొనడం సంతోషకరమైన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.



# ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (DAJGU) గ్రామసభ చట్టి గ్రామం



**జనసముద్రం న్యూస్,జూన్ 26**

అల్లూరి సీతా రామ రాజు జిల్లా చట్టి గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ శ్రీమతి రవ్వ భద్రమ్మ అధ్యక్షతన "ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డిఎజెజియు)గా పిలవబడే" మరియు"పి యమ్ జన్ మన్" గ్రామ సభ నిర్వహించారు.
గిరిజనగ్రామాలలోసమగ్రఅభివృద్ధిపెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన సమగ్ర కార్యక్రమాలు,పథకాలు. గిరిజన వర్గాలకు స్థిరమైన సమగ్రవృద్ధినినిర్ధారించడం, మౌలిక సదుపాయాలు, సామాజిక-ఆర్థిక అంతరాలను తగ్గించడం కోసం అమలుచేస్తున్నకార్యక్రమాలగురించి తెలియజేశారు. అర్హులైనగిరిజనులనుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఈడి పల్లి మెడికల్ ఆఫీసర్ ప్రసన్న విచ్చేసి కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీమ్స్ గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు, కార్యక్రమం లో చట్టి గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఆలీ, వి ఆర్ ఓ సుజాత సచివాలయ సిబ్బంది. అగ్రికల్చర్ అసిస్టెంట్ - రవితేజ, వెల్ఫేర్ అసిస్టెంట్ - లక్ష్మణ్, వెటర్నరీ అసిస్టెంట్ - గోపాల్, ఏయన్ యమ్ - రాజ్యలక్ష్మి ప్రజలకు వారి శాఖ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు,
ఈ గ్రామసభ లో ప్రజా ప్రతినిధులు, పెసా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్తయ్య మరియు రామకృష్ణ , పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి, ఆశా, డ్వాక్రా యానిమేటర్లు, యమ్ జి యన్ ఆర్ ఇ జి యస్ శ్రామికులు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు ...

# గుడివాడ ఎమ్మెల్యే రాముకు మంత్రి లోకేష్ ఆత్మీయ పలకరింపు



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.26.**

కరచాలనం చేసి,ఎమ్మెల్యే రాము భుజం తడుతూ మాట్లాడిన మంత్రి లోకేష్...మచిలీపట్నం పర్యటనకు వెళ్తున్న నారా లోకేష్ కు నిమ్మకూరులో....
ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము,వర్ల కుమార్ రాజా, తెలుగు తమ్ముళ్లు
ఎన్టీఆర్ స్వగృహం నిమ్మకూరులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తో కలిసి, పుష్పగుచ్ఛాలు అందిస్తూ లోకేష్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాము.
గజ మాలలతో స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు.
మంగళ హారతులిచ్చిన,నిమ్మకూరు ఆడపడుచులు.
అందరూ బాగున్నారా అంటూ నిమ్మకూరు గ్రామస్తులు, టిడిపి శ్రేణులను కుశల ప్రశ్నలడిగిన లోకేష్.
చెయ్యి పట్టుకుంటూ, భుజం తడుతూ ఎమ్మెల్యే రాము, కుమార్ రాజా, నిమ్మకూరు గ్రామస్తులను ఆత్మీయంగా పలకరించిన లోకేష్.
లోకేష్ వెంట ర్యాలీగా మచిలీపట్నం తరలివెళ్లిన ఎమ్మెల్యేలు తెలుగు తమ్ముళ్లు.

# వాణిజ్య పనుల శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు జీఎస్టీ బిల్లులు లేని 11 గ్రానైట్ లారీ ల పట్టివేత

**జనసముద్రం న్యూస్ .**
**పల్నాడు జిల్లా ప్రతినిధి. జూన్ 26.**

పల్నాడు జిల్లా మీదుగా జీఎస్టీ బిల్లులు లేకుండా తరలుతున్న 11 గ్రానైట్ లారీలను మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పట్టుకున్నారు.
మంగళగిరికి చెందిన జీఎస్టీ అధికారులు ప్రత్యేక బృందాలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించారు. గురజాల మండలం గోగులపాడు వద్ద జిల్లా సరిహద్దులు దాటడానికి యత్నిస్తుండగా అధికారులు కొన్ని లారీలను ఆపి బిల్లులు చూపాలని కోరారు. వారి వద్ద ఎలాంటి బిల్లులు లేవని గుర్తించారు. తనిఖీల్లో భాగంగా దాచేపల్లి, తంగెడ, కారంపూడి ప్రాంతాల్లో మొత్తం 11 లారీలను పట్టుకున్నారు. దాచేపల్లి మార్కెట్ యార్డుకు



తరలించారు. ఈ లారీలు మార్టూరు నుంచి వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఆయా లారీల్లోని గ్రానైట్ పలకల కొలతలు మాత్రమే వేశామని, బుధవారం జరిమానాలు విధిస్తామని మంగళగిరి వాణిజ్య పన్నుల విభాగం జాయింట్ కమిషనర్ గీత తెలిపారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించండి కదిరి డిఎస్పీ శివ నారాయణ స్వామి

**కదిరి,జన సముద్రం న్యూస్, జూన్ 26:-**

కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లను మరియు తోపుడు బండ్ల చిరు వ్యాపారులను పిలిపించి కదిరి డిఎస్పీ శివ నారాయణ స్వామి ఆటో డ్రైవర్లను ట్రాఫిక్ నియమ నిబంధనలు సక్రమముగా పాటించాలని, తోపుడుబండ్ల వ్యాపారులను రోడ్డుకు అడ్డంగా బండిని పెట్టి వ్యాపారం చేయకూడదని ట్రాఫిక్ నకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అందుకు విరుద్ధంగా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దిశా నిర్దేశం చేశారు.
ఈ కార్యక్రములో సీఐ నారాయణ రెడ్డి,కదిరి టౌన్




యస్ఐబాబ్జాన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల కార్మికుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి**
**జూన్ 26 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో కొండ మీద ఉన్న బొమ్మల షాపులలో మరియు గ్రామంలో పలు దుకాణాల్లోనూ హొటల్స్ లోనూ షాపుల్లోనూ బాల కార్మికులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఎవరైనా తెలిసి గానీ తెలియక గాని 14 సంవత్సరాల లోపు బాలలను ఏ పనిలో అయినా పెట్టుకుని పని చేయించినట్లయితే అది పెద్ద రిత్యా నేరంగా పరిగణింపబడుతుందని మరియు 18 సంవత్సరాల లోపు బాలలను ప్రమాదమైన ప్రదేశాల్లో పెట్టుకున్న ఎడల వారిపై కూడా అటువంటి అదే శిక్షను జరిమానాలు విధించబడును మరియు పెట్టుకున్న యజమానులపై శిక్ష విధించబడును ఎవరైనా ఈ నేరానికి పాల్పడితే వారికి 6 నెలల నుండి 2 సంవత్సరముల వరకు జైలు శిక్ష మరియు 20 వేల నుండి 50 వేల రూపాయల వరకు నగదు జరిమానా విధించబడుతుందని ఏలూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సర్కిల్ ii జె గోపాలకృష్ణ అవగాహన కల్పించడం జరిగింది జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ద్వారకాతిరుమల, క్రాఫ్ట్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్ వినోద్ కుమార్, ద్వారకాతిరుమల పోలీస్ సిబ్బంది, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సి .ఆర్ .ఎం .పి అశోక్ , ఐ. సి .డి. ఎస్ సూపర్వైజర్ టీ మేరీ, అంగనవాడి వర్కర్స్ ,గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పి లక్ష్మీ సుజనా క్రాప్ సిబ్బంది సి.ఎస్డబ్ల్యాస్ సి.హెచ్ చంద్రకళ ,ఆర్ అమరావతి తదితరులు ఈడ్రైవ్ లో పాల్గొనడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ కట్టుబడి పని చేస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు





**మాచర్ల. జనసముద్రం న్యూస్ జూన్ 25**

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.
ఇటీవల రోడ్డు ప్రమాదంలో కారంపూడి మండలం, ఒప్పిచర్ల కు చెందిన టీడీపీ కార్యకర్త కోట కోటయ్య మృతి చెందాడు.
ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న కోటయ్య కుటుంబ సభ్యులకు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి ప్రమాద భీమా రూ. 5 లక్షల నగదు చెక్కును అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కష్టాలను ఎరిగి, నిత్యం వారి అభ్యున్నతి కోసం పార్టీ అధినేత చంద్రబాబు పరితపిస్తూ ఉంటారని పేర్కొన్నారు.
పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను ఆపత్కాలంలో భీమా ద్వారా ఆదుకోవడం గొప్ప విషయమన్నారు.
ప్రమాదాల్లోకుటుంబసభ్యులనుకొల్పోయినకుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కొంతమేరకు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు.
ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యర్థనలకు మంత్రి హామీ
## రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్



రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్, 26
రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు మంత్రి ని కలిసి తమ సమస్యలు వినిపించి పలు వినతిపత్రాలు అందజేశారు.

ప్రజల అర్జీలపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.లిప్రజల అభ్యర్థనలకు మంత్రి హామీ
లిరాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్
రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు.

నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు మంత్రి ని కలిసి తమ సమస్యలు వినిపించి పలు వినతిపత్రాలు అందజేశారు.

ప్రజల అర్జీలపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యలపై మంత్రి తక్షణ స్పందన
## స్వగ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్

చిన్న మండెం,జనసముద్రం న్యూస్ జూన్,26:
రాయచోటి నియోజకవర్గం చిన్న మండెం మండలంలోని బోర్రెడ్డి గారి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిప్రజాదర్బార్ నిర్వహించారు. గ్రామస్తుల అభ్యర్థనలు, సమస్యలు స్వయంగా విన్న మంత్రి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# పట్టణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి..
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





జనసముద్రంన్యూస్, జూన్ 26, వెల్దుర్తి మండలం:
మాచర్ల పట్టణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, చైర్మన్ మదార్ సాహెబ్, పలువురు కౌన్సిలర్లు భేటీ అయ్యారు.

పట్టణ మౌళిక వసతుల కల్పనకై మున్సిపల్ అధికారులు తయారు చేసిన ప్రణాళికలను ఎమ్మెల్యేకు కమిషన్ వేణుబాబు వివరించారు.

ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో దాదాపు రూ. 3కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయని ఎమ్మెల్యే ఆరా తీశారు. వీటి నిర్మాణాలకు త్వరగా టెండర్లకు పిలిచి.., పనులు ప్రారంభించాలని సూచించారు.

పట్టణ శివారు ప్రాంతంలో రోడ్లు, తాగునీరు, లైటింగ్ వంటి మౌళిక సదుపాయాలపై నివేదిక తయారు చేసి, వారంరోజుల్లో అందజేయాలని ఆదేశించారు.

పట్టణాభివృద్ధికి ఇంకా మరిన్ని గ్రాంట్లు ద్వారా నిధులు రానున్నాయని, ప్రజా సమస్యలను గుర్తించి, పనులకు సంబంధించిన నివేదికలను తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

# కంగారు మామిడి-గెడ్డ వలస గ్రామాలకు తారు రహ దారులు గ్రాంట్ చేయాలి

- గిరిజన ప్రాంతంలో రహ దారుల కొరతఎంతో ఉంది
- రహదారులు నిర్మాణం లోప్రభుత్వం చొరవ తీసుకోవాలి
- సీపీఎం పార్టీ డిమాండ్

జనసముద్రం న్యూస్, జూన్ 26
అల్లూరి జిల్లా,హుకుంపేట మండలం లోని కంగారు మామిడి,గెడ్డ వలస గ్రామాల కు తారు రహ దారులు గ్రాంట్ చేయాలనీ కోరుతూ...సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ.. గన్నేరు పుట్టు-డొంకిన వలస జంక్షన్ నుండి ఈ రెండు గ్రామాలకు కిలో మీటర్ దూరం ఉంటుందనీ, సక్రమమైన రోడ్డు లేకా ,వర్షాకాలంలో..పొలాల వద్ద బైక్ లు బురదలో కూరుకుపోతయనీ, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం వైస్ ఎంపీపీ, మండ పరిషత్ నిధులు రూ 2 లక్షల రూపాయల వ్యయం తో మట్టి రోడ్డు నిర్మణం పనులు చేయించిన,వర్షాలు కారణంగా రహ దారి, అధ్వనముగా తయారయ్యిందన్నారు.జాగు చెయ్యక వెంటనే తారురోడ్డు గ్రాంట్ చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో.. గెడ్డవలస వార్డు మెంబర్ జన్ని పార్వతీ, మాజీ వార్డు సభ్యులు జన్ని విజయ్ కుమార్ ఇరువురు మాట్లాడుతూ...గెడ్డవలస రావడానికి పొలాల వద్ద కల్వర్టు ఏర్పటు చేస్తే..సగం సమస్య పరిష్కారం అందుతుందనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ జంగిడి కొండల రావు, జంగిడి సుబ్బారావు, జన్ని మల్లన్న,వెంకట్, మహిళలువిజయలక్ష్మి,కాసులమ్మ,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరణ



జనసముద్రం న్యూస్ ఏలూరు ప్రతినిధి
జూన్ 26 ద్వారకాతిరుమల.
ద్వారకాతిరుమల మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ చెన్నకేశవులు మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కూటమి ప్రభుత్వంలో రైతే – రాజు అని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు నాదెళ్ల వేణు రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి హేమంత్ పాల్గొన్నారు

# వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి
జూన్ 26 ద్వారకాతిరుమల.
ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామం లోవ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయవిస్తరణకూటమి ప్రభుత్వం పరిష్కాత్మకంగా రైతులతో అధికారులు నేరుగా పొలాల వద్ద పంటలకుకావలసినసూచనలు సలహాలు చేయడానికి ఏర్పడి చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమం వారంలో ప్రతి మంగళ వారం బుధవారంలలో ఏదో ఒక గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారని దీనిలో భాగంగా బుధవారం తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ సిబ్బంది ఏర్పాటు చేశారు

ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఎస్ చెన్నకేశవులు హాజరై రైతులకు ప్రభుత్వ పథకాలు గురించి మరియు వివిధ రకాల పంటల్లో వచ్చే చీడ పీడల నివారణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామం ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి కోయిలమూడి వెంకట సరిత రామ్మోహన్రావు గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు సీనియర్ నాయకులు గరిమెళ్ళ రాంబాబు ఆచంట సత్యనారాయణ కొంచెం చంటి ఏపూరి కిషోర్ గ్రామ ఉద్యానవన సహాయకులు సత్య ప్రసాద్ మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# బాలికలు అన్ని రంగాలలో సమాన ప్రతిభతో రాణించాలి..
## సామాజిక మాధ్యమాల ఆకర్షణలో పడవద్దు...జిల్లా ఎస్పీ వి.రత్న

కొత్తచెరువు,జనసముద్రం న్యూస్, జూన్ 26:
సామాజిక మాధ్యమాల ఆకర్షణలో పడవద్దని వాటికి దూరంగా ఉంటూ,బాగా చదువుకొని అన్ని రంగాలలో సమాన ప్రతిభ తో రాణించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు.బుధవారం కొత్త చెరువులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో ఈగల్ క్లబ్,శక్తి యాప్ పై బాలికలకుఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన శక్తి గ్రూప్స్,ఈగల్ క్లబ్స్ ను కొత్తచెరువు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేయించడంతోపాటు,బాల్య వివాహాలు,చిన్న వయసులో కలిగే ప్రేమ,ఆకర్షణ,డ్రగ్స్, గంజాయి వల్లకలిగే అనర్థాలపై విద్యార్థినీలకు ఎస్పీ అవగాహన కల్పించారు.విద్యార్థినులతో ఎస్పీ నిర్వహించిన ముఖాముఖిలో బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించడం వల్ల నేరాలకు పాల్పడి,జీవితం అంధకారమవుతుందన్నారు.

ముఖ్యంగా చదువుకునే వయసులో విద్యార్థినులు ఫేస్ బుక్,ఇన్స్టాగ్రామ్ మొదలైన సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు.

ప్రేమ,ఆకర్షణ వంటి వాటి జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

బాలికలు, మహిళలు ప్రమాదంలో ఉంటే శక్తి టోల్ ఫ్రీ ,7993485111 నంబరుకు వాట్సాప్ ద్వారా సమాచారం అందిస్తే శక్తి టీం సకాలంలో సంఘటన



స్థలానికిచేరుకొనిబాధితులను రక్షిస్తుందన్నారు.

ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, విక్రయిస్తున్న సమాచారం తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు.18 సంవత్సరాల లోబడిన ఆడపిల్లలు బాగా చదువుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లోను కాకూడదన్నారు.

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా నేడు జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చైతన్యర్యాలీతో పాటు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామన్నారు.విద్యార్థిని విద్యార్థులుచురుగ్గాఇలాంటిఅవగాహనాకార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

బాలికలు అన్ని రంగాల్లో సమాన ప్రతిభతో రాణించాలని,అప్పుడేలింగ వివక్షను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవకాశం ఉంటుందన్నారు.బాల కార్మిక వ్యవస్థ,బాల్య వివాహాలు వంటి వాటిపై అవగాహనపెంపొందించుకుని,తమఇళ్ళలోనూ,సమాజంలోని అందరిలో అవగాహన పెంపొందిస్తామని



విద్యార్థినీలు చెప్పడంతో ఎస్పీ ని అభినందించారు.

ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని ఎస్పీ తెలిపారు.ప్రధానంగా 14 సంవత్సరాల నుంచి కాలేజీ వయస్సు ఉన్న విద్యార్థినీ విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా రేపటి పౌరులగాఎదిగిసమాజఅభివృద్ధికిపాటుపడాలన్నారు.

నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాల్లో ప్రతి విద్యార్థి తప్పకుండా భాగస్వామ్యులు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,బాలికల, బాలుర ప్రధానోపాధ్యాయులు, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి,మహిళా పి ఎస్ సి ఐ గోపీనాథ్ రెడ్డి,పుట్టపర్తి కొత్తచెరువు సిఐలు మారుతి శంకర్,సురేష్,ఎస్సైలు లింగన్న కృష్ణమూర్తి, శక్తి టీం బృందాలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీ ల డబ్బులు తక్షణమే చెల్లించాలి “
## జిల్లా గిరిజన సంఘ నాయకులు పాలికి లక్కు డిమాండ్

జనసముద్రం న్యూస్, జూన్ 26
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మోదాపల్లి పంచాయతీ వంక చింత గ్రామానికి బుధవారం నాడు పర్యటించడం జరిగింది. .ఆ గ్రామంలో ఏప్రిల్ నెల నుండి జూన్ రెండో వారం వరకు ఉపాధి హామీ పనులు చేసి ఉన్నారు. వారికి నేటి వరకు ఉపాధి కూలీల డబ్బులు చెల్లించలేదు. చాలామంది కూలీలు కూడా తమ సొంత పనులు వదులుకొని ఉపాధి పనులు చేసి ఉన్నారని ఆ గ్రామస్తులు తెలియజేశారు. రోజువారి కూలీ చేస్తూ బతుకుతున్న ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతి వారం పేమెంట్లు తక్షణమే చెల్లించాలని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రతి 14 రోజులకి ఒక పేమెంట్ జరగాలి, కానీ నెల కావస్తున్న పేమెంట్ జరగకపోవడం వలన అనేక ఇబ్బందులు గురి అవుతున్నాము తక్షణమే రావాల్సిన ఉపాధి హామీ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు కూలీలు. ఈ విషయం లో సంబందించిన అధికారులు స్పంధించి న్యాయం చేస్తారు అని కూలీలు కోరుతున్నారు




# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని,
## కొండ మొదలుపెద్దలతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్26
పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కొరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కొండ మొదలు పంచాయతీ సర్పంచ్ వేట్ల విజయ గారు రంపచోడవరం ఐటీడీఏ ఆఫీస్ వద్ద తలపెట్టిన నిరసనదీక్షకు మద్దతిస్తూ రైతు కూలీసంఘం(ఆం.ప్ర) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు ఏలూరు పట్టణంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ జరిపి అనంతరం పోలవరం జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది.

రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పేరుతో నష్టపోయింది గిరిజనులేనని ప్రభుత్వం వారి జీవితాలను పనంగా పెట్టి నేటికీ 20 సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదని నాటి నుండి నేటి వరకు గిరిజనులు పునరావాసం కోసం, ఉపాధి కోసం అనేక ఇబ్బందులుపడుతున్నారనిప్రభుత్వంపరిష్కరించాలని తెలియజేస్తూ అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న ప్రతి ప్రాజెక్టులోను మొదట నష్టపోతున్నది గిరిజనులేనని, అటువంటిదే ఈ పోలవరం ప్రాజెక్టు అని అన్నారు.

రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎస్ నాగరాజు మాట్లాడుతూ కొండ మొదలు పెద్దలతో 2017 లో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలను, ఎంఓయు ను అమలు పరిచి గిరిజనులకు ఒప్పందం ప్రకారం 426



ఎకరాలు ఇప్పటికీ అప్పజెప్పలేదని ఎన్నో మార్లు ప్రభుత్వం అధికారులకు విన్నవిస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని గత్యంతరం లేని పరిస్థితుల్లో రంపచోడవరం ఐటీడీఏ వద్ద కొండ మొదలు సర్పంచ్23,6,2025నుండి దీక్షను ప్రారంభించారని ఆ దీక్షకు మద్దతుగా రైతు కూలీ సంఘం రాష్ట్ర వ్యాపితపిలుపులోభాగంగాఈధర్నానిర్వహిస్తున్నామని అన్నారు. కొండ మొదలు ఆదివాసులకు తక్షణమే భూములను అప్పగించాలని కత్తనపల్లి, కొత్తగూడెం గ్రామాలకు అన్ని నష్టపరిహారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఏలూరు జిల్లా పోలవరం మండలం లోని తెల్లవరం గ్రామం కు పునరావాసం కల్పించాలని ఇప్పటికీ భూమికి భూమి ఇవ్వలేదని ఆ గ్రామ ప్రజలకు ఉపాధి హామీ పనులలో నమోదు చేయలేదని, గత్యంతరం లేక పాతగ్రామాలకువెళ్లి వ్యవసాయం చేసుకుందామంటే ఫారెస్టు అధికారులు వేధిస్తున్నారని వారి వేధింపుల నుండి ప్రభుత్వం గిరిజనులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తూటి గుంట, కొంద్రుకోట, సింగనపల్లి రెవెన్యూ గ్రామాల్లో ఏజెన్సీ గిరిజన సంఘం ఉమ్మడి సాగును ప్రభుత్వం నమోదు చేసిన ప్రకారంగా ఆ భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వారికి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు, మీడియం రవి దొర, దాడి రాముడు, పట్టెం పరమేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు. రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి రాజరత్నం పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది గిరిజనులు, రైతు- కూలీలు, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులలు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం 26 జూన్.2025

# శ్రీ భగవాన్ బిర్స ముండా 150 వ జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్, జూన్ 26**

అల్లూరి సీతారామరాజు జిల్లా శ్రీ భగవాన్ భీర్స ముండా 150 జయంతి (జాతీయ జనజాతి దివస్ )వేడుకలు భాగంగా పీఎం జూగ్ అభియాన్ కార్యక్రమం ధ్వారా కేంద్ర పథకాలు, కేంద్ర నిధులు కొరకు అవగాహనా చేసి గిరిజన ప్రజలకు, ప్రాంతాలకు అభివృద్ధి చేయుట ప్రధాన లక్ష్యం :- బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కడెలి పంచాయతీ గురుపల్లి గ్రామాలలో శ్రీ భగవాన్ భీర్స ముండా 150 వ జయంతి పురస్కరించుకొని పీఎం జూగ్ అభియాన్ కార్యక్రమం స్థానిక సర్పంచ్ భాష్పరాజు, సెక్రటరీ చిన్ని ఆధ్వర్యంలో భీర్స ముండా చిత్ర పటానికి పూల మల వేసి నివాళులు అరిపించి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా



బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల్ పాత్రుడు పాల్గొని మాట్లాతునా మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ అధికారం వచ్చిన తరువాత అత్యోదయ సిద్ధాంత ఆధారంగా 144 పై భాడి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిదని, ఈ యొక్క పథకాలు అవగాహనా చేసుకొని వియోగించుకోవాలి చెప్పడం జరిగింది. అనేక కేంద్ర ప్రభుత్వం నిధులు గిరిజన ప్రాంతంలో గిరిజన అభివృద్ధి కొరకు అధిక నిధులు ఇవ్వడం జరిగింది.

గిరిజన ప్రాంతంలో అనేక శాఖలోపనిచేస్తున్న అధికారాలుముందుగా అవగాహనా చేసుకొని లభ్యుద్దరులు గుర్తించి పథకాల లాభ్యధారాలకు చేకూర్చేటాటు చేయాలనీ కోరడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఆరోగ్యం, హౌసింగ్, బ్యాంక్, గ్యాస్, వెలుగు, ఆశ వర్క్స్, అంగన్వాడీ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ నియామకం మరియు చైర్మన్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధ్యక్షతన నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్ 26**

బర్రింకలపాడు బుట్టాయిగూడెం.ఏలూరు జిల్లా లో బుట్టాయిగూడెం శ్రీమతి కరాటం రంగనాయకమ్మ సామజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ నూతన నియామకం మరియు సమావేశం బుధవారం ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశం లో ఆసుపత్రి కి సంబందించిన అభివృద్ధి కార్యకలపాలపై చర్చించారు. అలాగే రోగులకు కు సంబంధించి వసతులలో లోపాలుంటే ఆసుపత్రి చైర్మన్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆయన ద్రుష్టి కి తీసుకురావాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా ఏజన్సీ లోని అన్ని గ్రామాల్లో వైద్యాధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు.

ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అందరు ఆరోగ్యం గా ఉండేలా నాణ్యమైన వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కూటమి ప్రభుత్వం ప్రజలకి మెరుగైన వైద్యం





అందించేందుకుప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. బుట్టాయిగూడెం ఆసుపత్రి లో వైద్యులు అలాగే ఇతర విషయాల్లో పలు పిర్యాదులు వచ్చాయాని ఆ పిర్యాదులు దృష్టిలో ఉంచుకొని డాక్టర్ లు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ బుట్టాయిగూడెం ఆసుపత్రి కి వైద్యం లో వన్నె తెచ్చే విధంగా నడవాలని ఎమ్మెల్యే సూచించారు.నూతన కమిటీ లో సభ్యులు గా ఎంపీ పుట్టా మహేష్ కుమార్, కరాటం శ్రీకాంత్, కరిమికొండ శివాజీ,డాక్టర్ బి. వసుందర, కరాటం జయ శిరీష,పంచాయతీ కార్యదర్శి ఉప్పె దేవప్రియుడు ,ఎంపిడివో కె. జ్యోతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జనసేన వీర మహిళ నడింపల్లిశివ గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ నిధితో కూడిన జర్నలిస్టు కార్పోరేషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టులకు ఆర్ధిక భరోసా కల్పించాలి

## ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ యం.రాజా డిమాండ్

**మాచర్ల. జనసముద్రం న్యూస్ జూన్ 26**

ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర వ్యవస్థకు ఊపిరి వంటిది. అలాంటి జర్నలిజంను ఊపిరిగా భావించి జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం ఫణంగాపెట్టిసమాజంలోసమాజంలో అసమానతలు తొలగించి సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.

అర్నలిస్తులు ఆర్థికంగా, వృత్తి పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతున్నారు. అటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వపరంగా నామమాత్రపు చేయూతమాత్రమే లభిస్తుంది.జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ ముఖ్య లక్ష్యంగా ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ జర్నలిస్టుల సమస్యలపై, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపునఅనేకకమిటీలు ఏర్పాటు చేసి జర్నలిస్టులకు, ప్రభుత్వాలకు ఒక వారధిలా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తోంది.

స్మాల్ న్యూస్ పేపర్స్ వింగ్, న్యూ మీడియా వింగ్ (యూ ట్యూట్, వెబ్ సైట్స్), యూత్ వింగ్, ఉమెన్స్ వింగ్, అక్రిడిటేషన్ కమిటీ, ఆర్టీఏ వింగ్, స్టడీ టీమ్, నిజ నిర్ధారణ కమిటీ, హ్యూమన్ రైట్స్ వింగ్, సర్వే వింగ్, యాక్షన్ కమిటీ, ఫిల్మ్ & టి.వి ఇండస్ట్రీ వింగ్, అడిట్ వింగ్ లాంటి వివిధ కమిటీల రూపంలో ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి జీవితాల్లో వెలుగులు చూడటమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళుతుంది.

అభివృద్ధి చెందిన మీడియా అవసరాలు, కొత్తగా అందుబాటులోకి వచ్చిన సాంకేతికత నేపథ్యంలో వెబ్సైట్లు, సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ నానాటికి విస్తరిస్తున్నాయి. ఒకప్పుడు కేవలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు మాత్రమే పరిమితిమైన జర్నలిజం. నేడు వెబ్ మీడియాకు విస్తరించి తక్కువ సమయంలోనే తన ఉనికిని చాటుకున్నది.

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఇప్పటికే జాతీయ స్థాయిలో గుర్తించి 'న్యూ 'మీడియా' పేరిట వెబైట్లు (ఇంటర్నెట్ ఎడిషన్లు), యూట్యూబ్ ఛానళ్లను సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ ద్వారా ఎంపానెల్మెంట్ చేస్తూ రేట్ కార్డులు జారీ చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'న్యూ మీడియా' మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోని అర్హత కలిగిన అన్ని వెబైట్లు (ఇంటర్నెట్ ఎడిషన్లు), యూట్యూబ్ న్యూస్ ఛానళ్లను గుర్తించి, వాటిల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు, వీడియా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీచేయడంతో పాటు ఎంపానెల్మెంట్ (రేట్ కార్డు) సదుపాయాన్ని కల్పించి



"న్యూ మీడియా" కి ప్రోత్సాహం కల్పించాలి.

జర్నలిస్టులసమస్యలపై ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ముఖ్యమైన డిమాండ్లను ప్రభుత్వాల ముందు ఉంచుతుంది.

**సంక్షేమ నిధితో కూడిన జర్నలిస్టు కార్పోరేషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టులకు ఆర్ధిక భరోసా కల్పించాలి**

జర్నలిస్టులపై దాడులు జరిగితే నాన్ బెయిలబుల్ వారెంట్ తో కూడిన కఠిన చట్టాలు తీసుకువచ్చి జర్నలిస్టులపై దాడులు నివారణకు ప్రత్యేక చట్టంతో నిరోధక కమిటీ ఏర్పాటు చేయాలి.

చిన్న తరహా, మధ్య తరహా, వార, పక్ష, మాస పత్రికలను ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు ప్రాత్సాహ నిధులను బడ్జెట్ లో కేటాయించాలి.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన "న్యూ మీడియా" మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోని అర్హత కలిగిన అన్ని వెబ్ సైట్లు, యూట్యూబ్ న్యూస్ చానళ్లను గుర్తించి వాటిలో పని చేస్తున్న జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు ఎంపానెల్ మెంట్ (రేట్ కార్డు) సదుపాయం కల్పించాలి.

చిన్న తరహా, మధ్య తరహా పత్రికలకు యజమాన్య కార్యాలయాలకు స్థలం కేటాయించాలి.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు వాద్యారంగంలో కూడా కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను కల్పిస్తూ జీవో జారీ చేసి ఆచరణలో అమలు అయ్యేటట్లు చూడాలి.

ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా పిలవబడే జర్నలిస్టులకు ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవ వేతనం లాగే, వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రభుత్వం గౌరవవేతనం ఇచ్చి జర్నలిజం విలువను కాపాడాలి.

విద్యారంగంలో 6వ తరగతి నుంచి పీజీ వరకు జర్నలిజం గురించి ఒక చాప్టర్ పెట్టాలి.

సమాజంలో జర్నలిస్టు అనే గొప్ప పేరు తప్ప ఆర్థికంగా వెనుకబడిన అర్నలిస్టుల కుటుంబాలకు ప్రతేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

సీనియర్ జర్నలిస్టులకు విశ్రాంతి జర్నలిస్టుకు పెన్షన్ తో కూడిన ఉపాధి కల్పించాలి.

రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు పరిమితిలేని (అన్ లిమిటెడ్) హెల్త్ కార్డులు ఇవ్వాలి.

జర్నలిజం వృత్తిలో ఉపయోగించే కెమెరా, మొబైల్స్, ల్యాప్ టాప్స్, టూ వీలర్ వెహికల్స్ వివిధ వస్తువుల కొనుగోలుకు ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించాలి.

అర్హత కలిగిన జర్నలిస్టులందరికి రైల్వే పాసులు మంజూరు చేసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి.

జర్నలిస్టులందరికి ఉచిత వైద్యం మరియు ఉచిత ప్రమాద బీమా ప్రభుత్వం కల్పించాలి.

జర్నలిస్టులందరికి రాష్ట్ర మరియు జాతీయ రహదారులపై ఉచిత టోల్ ప్లాకా సౌకర్యం కల్పించాలి.

అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇండ్లను త్వరితగతిన పూర్త చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పత్రికలకు ఇచ్చే ప్రకటనల్లో కనీసం 30 శాతం ప్రకటనలు చిన్న తరహా, మధ్య తరహా, వార, పక్ష మాస, పత్రికలకు కేటాయించాలి.

చిన్న తరహా, మధ్య తరహా, వార, పక్ష, మాస పత్రికలు ప్రింటింగ్ ప్రెస్ కొనుగోలుకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇచ్చి దానికి కావాల్సిన స్థలం కేటాయించాలి.

జర్నలిజం యూనివర్సిటీ ఏర్పాటు చేసి జర్నలిస్టు మూలాలకు ప్రోత్సాహం ఇవ్వాలి.

ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లో జర్నలిస్టుల సమస్యలు కోసం ప్రత్యేక జర్నలిస్ట్ సెల్ ఏర్పాటు చేయాలి... ఈ సెల్ లో జర్నలిస్టులకు న్యాయపరమైన, రక్షణ పరమైన సమస్యలను వెంటేనే పరిష్కరించడానికి ప్రత్యేక అధికారులను నియమించాలి... జర్నలిస్టుల ఆత్మగౌరమైన అక్రిడిటేషన్ జారీలో చిన్న పెద్ద అన్న తేడా లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి.

ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున రాష్ట్ర మరియు జిల్లా ధాన కార్యాలయాలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలి.

ప్రభుత్వం ఏర్పాటు చేసి జర్నలిస్టు కమిటీలలో ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ కు భాగస్వామ్యం కల్పించాలి.

చిన్న తరహా, మధ్య తరహా, వార, పక్ష, మాస పత్రికలకు జీంస్టీ, ఎంపానల్మెంట్తో సంబంధం లేకుండా అక్రిడేషన్లు మంజూరు చేయాలి. పై డిమాండ్ల పై ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని జర్నలుస్థులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము.

# ఇరాన్ పై అమెరికా దాడులు దుర్మార్గం.యుద్ధం వద్దు. ప్రపంచ శాంతి కావాలి ఏలూరులో వామపక్షాల నిరసన

**జనసముద్రం న్యూస్ జూన్ 26**
**ఏలూరు జిల్లా**




ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఏలూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా యుద్దోన్మాదం నశించాలి.. యుద్ధం వద్దు.. ప్రపంచ శాంతి కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి శ్రావణంపూడి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన సాంప్రదాయ విదేశాంగ విధానానికి ఇది విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇరాన్ పై దాడులతో ఆయిల్ సంక్షోభం వస్తుందని ఆందోళన చేశారు. దీనివలన మన దేశ ప్రజలపై భారాలు పడతాయని చెప్పారు.భారత్ కు ఇరాన్ ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతి కష్ట సమయంలోనూ భారత్ కు మద్దతు ఇస్తోందన్నారు.ఇరాన్ పై దాడి చేయడానికి అమెరికా కుంటిసాకులు చెబుతోందన్నారు. అమెరికా ఇంటెలిజెన్స్ సంస్థలు, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేస్తోందని తమ వద్ద నిర్దిష్ట ఆధారమేదీ లేదని అంగీకరించాయన్నారు.అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసిందన్నారు. అయినప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ దాడులు చేయడం దుర్మార్గమన్నారు.అమెరికా ఇరాన్ పై దాడి చేయడం పశ్చిమ ఆసియాపై పెత్తనం చెలాయించేందుకేనని, ప్రపంచాన్ని భయపెట్టేందుకేనని స్పష్టం అవుతుందన్నారు.అమెరికా దాడి ప్రపంచ వ్యాప్తంగా ఘర్షణలను తీవ్రతరం చేస్తుందని, ప్రపంచ శాంతి పైన, సాధారణ ప్రజల జీవనోపాధి మీద వినాశకరమైన ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా గాజా పై ఇజ్రాయిల్ దాడులను కూడా ఆపాలన్నారు. అమెరికా యుద్దోన్మాదాన్ని అందరూ వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.లింగరాజు, డి ఎన్ వి డి ప్రసాద్, కె.శ్రీనివాస్,పి.రామకృష్ణ, నారపల్లి రమణారావు,ఎస్. మహంకాళీ రావు,ఎ.శ్యామలారాణి, అరుణ,ఆర్ వి ఎస్ నారాయణ,వై.కనకారావు, గొట్టాపు రవి కిషోర్, కట్టా భాస్కరరావు, పిచ్చుక ఆదిశేషు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు యర్రా శ్రీనివాస్ రావు, ముంగం అప్పారావు,పల్లి లింగరాజు, గడసాల వెంకటరమణ, ప్రసాదు, కాకర్ల శ్రీను, బి వీరభద్రం, నాగరాజు, సాయి, యు. రాంబాబు, నాగేశ్వరరావు,మురళి, లోవరాజు,యూ. శ్రీను, మాణిక్యాలరావు, దుర్గారావు, ఎం సిపిఐయు నాయకులు డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోట్టమడ్డి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి రాంప్రసాద్ రెడ్డి తక్షణ చర్య

## పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించిన మంత్రి మండిపల్లి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 26.**

కోట్టమడ్డి గ్రామానికి బస్సు సౌకర్యం కోసం స్థానిక టీడీపీ నాయకుడు సేనివారపు మోహనరెడ్డి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి వారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అర్జీ అందగానే మంత్రి గారు వెంటనే స్పందించి కడప డిపో మేనేజర్ను ఫోన్ ద్వారా ఆదేశించి,11బెటాలియన్ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం తక్షణమే బస్సు సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన మంత్రి కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కలిసిన ఏపీ విద్యావంతుల వేదిక సభ్యులు

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 26.**

రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్లో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ఏజీఎం డి. రమణయ్య, లాయర్ ఈశ్వర్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, పెమ్మాడపల్లి సర్పంచ్ వాసు, మారుతి శంకర్, లాయర్ నాగమణి, చంద్రశేఖర్, భరత్ కుమార్, రామకృష్ణ, విలేఖరి, బీజేపీ నాయకులు శివప్రసాద్, జీవానందం, ఎర్రగట్టు నాగేశ్వర, వీరాంజనేయులు, రవిశంకర్, బీసీ ఆకుల పోరాట సమితి కార్యదర్శి పి. శ్రీనివాసులు, రాంప్రసాద్, ఎల్ఐసి చిన్నప్ప, శ్రీరాములు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. వేదిక ప్రతినిధులు రాష్ట్ర



అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి తో చర్చించారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ తీర్థం పుచ్చుకున్న రాజంపేట టిడిపి ఇన్చార్జ సుగువాసి బాలసుబ్రమణ్యం



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 26**

విజయవాడ తాడేపల్లి లో వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుబ్రహ్మణ్యం గారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగినది

ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది రాజపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. జిల్లా కార్యవర్గ కార్యదర్శి జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి సుగవాసి శ్యామ్ కుమార్. జిల్లా టూరిజం కౌన్సిలర్ నెంబర్ కొత్తిమీర ప్రసాద్. వైయస్సార్సీపీ నాయకులు మడితాటి మల్ రెడ్డి పలువురు జగన్మోహన్ రెడ్డి ని కలవడం జరిగినది..

# రాష్ట్ర APCOB చైర్మన్ కలిసిన ఓం ప్రకాష్

**జన సముద్రం న్యూస్ ఏలూరు ప్రతినిధి జూన్26 ద్వారకాతిరుమల. :**

రాష్ట్ర APCOB చైర్మన్గా నియమితులైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ గన్ని వీరాంజనేయులు కలిసి స్వామివారి మెమొంటో ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన ద్వారకాతిరుమల మండల యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ మారంపల్లి నాయకులు సహృదయ ,జి కొత్తపల్లి నాయకులు బాబి



# రాయచోటి పట్టణంలో యాంటీ డ్రగ్ అబ్యూస్ ర్యాలీ

- 26. వ తేదీన ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం 1 PM వరకూ ట్రాఫిక్ మళ్లింపు.
- వాహనదారులు మరియూ ప్రజలు సహకరించాలని, జిల్లా ఎస్పీ .విద్యాసాగర్ నాయుడు విజ్ఞప్తి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 26:**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రేపు రాయచోటి పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, ఇది సమాజంలో మాదకద్రవ్యాల నివారణకు, వాటి నుంచి యువతను దూరంగా ఉంచడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన సామాజిక చొరవతో ప్రజల్లో చైతన్యం నింపేలా, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ర్యాలీ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు విధించినట్లు, వాహనదారులు ప్రజలు పోలీస్ శాఖకుసహకరించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన, క్రీడలు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ . శ్రీధర్ చామకూరి ఐఏఎస్ జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్‌నాయుడుఐపీఎస్,పాల్గొంటారు.
ట్రాఫిక్ మళ్లింపు వివరాలు ఇలా ఉన్నాయి..
ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం1PMవరకుఅమలులో ఉంటాయి. ఆర్టీసీబస్సులురాయచోటిపట్టణంలోకిప్రవేశించాలన్నా.. రాయచోటి పట్టణం నుండి బయటకు వెళ్ళిపోవాలన్నా గాలివీడు రింగ్ రోడ్డు మీదుగా వెళ్ళాలి.
రింగురోడ్డులో ప్రయాణం చేస్తున్న వాహనదారులకు ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలు లేవు.
రాయచోటి పట్టణంలోని ప్రధాన రహదారులైన కడప రింగ్ రోడ్డు నుండి, చిత్తూరు రింగ్ రోడ్డు వరకూ, మరియు మదనపల్లి రింగురోడ్డు వరకూ, రాయచోటి పట్టణంలోకి ఎటువంటి వాహనాలకు ప్రవేశం లేదు. కావున అందరూ సహకరించగలరు.

# పిడుగురాళ్ల పట్టణంలో ఎయిర్ టెల్ సంస్థ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.



**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి.జూన్ 26.**
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ల పట్టణ సిఐ వెంకట్రావు విచ్చేసి కేక్ కట్ చేసి ఎయిర్ టెల్ సంస్థ ప్రతినిధులను అభినందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు,
ముందుగా ఎయిర్ టెల్ సిమ్ ఖాతాదారులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ,
ఎయిర్ టెల్ సంస్థ స్పామ్ కాల్స్ పై , ఏ ఐ ద్వారా కొత్త సాఫ్ట్ వేర్ ప్రారంభించి ఎయిర్టెల్ వినియోగదారులకు ఆర్థికంగా నష్టం వాటిల్లకుండా ఉండాలని సంకల్పంతో, ఏ ఐ సాఫ్ట్వేర్ తీసుకొని రావటం అన్నారు,
ఇప్పటినుండి ఎయిర్టెల్ ఖాతాదారులకు వచ్చే రాంగ్ కాల్స్ ను, ముందుగానే ఏ ఐ ద్వారా వినియోగదారుడుకి చేరకుండా, మా సంస్థ ముందుంటుందని తెలియజేస్తూ, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వినియోగదారులను కోరారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సిఐ వెంకట్రావు మరియు పట్టణ ఎస్ఐ నాగరాజు, ఎయిర్ టెల్ జోనల్ మేనేజర్ రాజేష్, మేనేజర్ నాగరాజు, టౌన్ డిస్ట్రిబ్యూటర్ ఉమామహేశ్వరరావు, మరియు కనిగిరి కోటేశ్వరరావు, ఎయిర్టెల్ మరియు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు,

# పేరుకు మాత్రమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఆచరణ మాత్రం శూన్యం

## సిపిఐ (ఎం ఎల్ )బరేషన్ రేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మా ఊరు విశ్వనాథ్



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 26**
విద్యుత్తు ఏ ఈ డి ఈ ల కు పేదల పట్ల నిర్లక్ష్యం తగదు అని సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు రాయచోటి టౌన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఎం నాగమ్మ ఇంటి పైన కరెంటు తీగలు ఉన్నాయని గతంలో జనవరి 27 /1/2025. న అన్నమయ్య జిల్లా కలెక్టర్ కి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో అర్జీ ఇవ్వడం జరిగింది అన్నారు గౌరవ అన్నమయ్య జిల్లా కలెక్టర్ విద్యుత్ ఎఇ డీఇ. కి సమస్య ను పరిష్కరించాలని ఆదేశించారు.
అన్నారు అయితే 17000 రూపాయలు ఖర్చు అవుతుందని ఆ డబ్బులు చెల్లించితే మీ ఇల్లు అనుకొని ఉన్న కరెంటు తీగలను తొలగిస్తామని విద్యుత్ ఏఈ డి ఈ చెప్పడం జరిగిందన్నారు అనంతరం మీ సేవలో అక్షరాల 16730 రూపాయలు మీ సేవలో 24/3/2025. న చెల్లించి రశీదు తీసుకొని విద్యుత్తు ఏఈ గారికి ఇవ్వడం జరిగింది అన్నారు అధికార పార్టీ నాయకులకు అయితే ఆగ మేఘాల మీద పడి పనులు చేస్తారు అని సామాన్య పేదలకు పలకడం లేదన్నారు కానీ కేవలం ఒక కరెంటు ఫోల్ నాటి వదిలేసారని ఆయన ఆరోపించారు గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా ఉండడం సరైనది కాదన్నారు

# మరణ వార్త ఎంతో బాధించింది..!

## -మస్తాన్ వలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..!





**మాచర్ల:జనసముద్రం న్యూస్ జూన్ 26:**
పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ వలి( 70 ), ఆయన కుమారుడు షేక్ జాకీర్( 35 ) లు అనారోగ్యంతో ఒకే రోజు మృతి చెందారన్న వార్త తన మనసును ఎంతగానో కలచివేసిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. బుధవారం
పట్టణంలోని సవేరా లాడ్జి వీధిలో నివాసం ఉంటున్న మస్తాన్ వలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జూలకంటి, ఆయన తనయుడు గౌతమ్ రెడ్డి, కూటమి పార్టీల పెద్దలు పరామర్శించారు. ఇంటి పెద్దను, ఎదిగిన కుమారుడిని ఒకే రోజు కోల్పోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు.
కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం వారి కుటుంబానికి ఎమ్మెల్యే జూలకంటిలక్షరూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాచర్ల పట్టణ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కోడి వ్యర్థాలుఅక్రమ రవాణాపై పెద్దపాడు పోలీసులు కేసును నమోదు









**జనసముద్రం న్యూస్ జూన్ 26**
**ఏలూరు జిల్లా ప్రతినిధి**
ఏలూరుజిల్లాలో నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్ పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు వారి యొక్క ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి వ్యర్ధాలు అక్రమ రవాణాపై జల్లెడ పడుతున్న పెదపాడు పోలీస్ యంత్రాంగం అనగా
25..06.2025 వ తేదీన నాడు పెదపాడు ఎస్ఐ శారదా సతీష్ కి రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీ లు నిర్వహించుచుండగా గుడిపాడు, వసంత వాడ వీరమ్మ కుంటా గ్రామాలలో ఐచార్ ఏపీ39 టి సి7465. ఏపీ 39 టి సి4659, ఏపీ 39 టి సి 7485 వాహనం లలో కోడి వ్యర్థాలు కలిగి ఉన్న లారి ను, లారీలో ఉన్న కోడి వ్యర్థాలను సీజ్ చేసి సదరు వాహన డ్రైవర్ మరియు వాహన యజమాని,మరియు చేపల చెరువు యజమానిలాపై కేసును నమోదు చేసినట్లు అదేవిధంగా సదరు కోడి వ్యర్థాలను ధ్వంసం చేయడం జరుగుతుంది అనిపెదపాడుఎస్ఐశారద సతీష్ తెలియ చేసినారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న సంక్షేమ పథకాలు.
- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య.



**మహేశ్వరం, జూన్ 26, జనసముద్రం న్యూస్:**
రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ధ్యేయమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసాను రైతుల అకౌంట్ల లో జమ చేయడాన్ని హర్షం వ్యక్తపరుస్తూ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికిపాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన గాని సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు బంధును వారే వేసినట్టు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను కట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పాలననుఅందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
ఎన్నికలలోఇచ్చినహామీలనుదశలవారీగా అమలుపరచడం జరుగుతుందని ప్రజలు, రైతులు ఆలోచించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నరసింహ, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఆవుల యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బిక్షపతి, జావేద్, శివగల్ల యాదయ్య, నాయకులు శివ, నేనా వత్ రాజు నాయక్, పాండు నాయక్, దోమ శ్రీనివాస్ రెడ్డి, రాములు, పరమేష్, గదకూటి జంగయ్య,సేవియానాయక్,అంధ్యానాయక్,చంద్రమోహన్ , సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా..కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి..

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి సదానందం



**జనసముద్రం న్యూస్ జూన్ 26 హుజురాబాద్**
కాంగ్రెస్ పార్టీ మరోసారి రైతుల పక్షపాతి అని రుజువు చేసుకుందని, రైతు భరోసా పథకం రైతుల పాలిట పండుగైందని హుజూరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి సదానందం అన్నారు. గతంలో "వరి వేస్తే ఉరి" అనే పరిస్థితి ఉండేదని, కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ "వ్యవసాయం దండగ కాదు పండగ" అని నిరూపించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సంవత్సరానికి ఎకరానికి 12,000 చొప్పున రైతు భరోసా పథకం కిందఅన్నివ్యవసాయ భూములకు అందజేస్తున్నారని సదానందం అన్నారు.ఈ పథకంలో భాగంగా తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, ఇది రైతుల కళ్లల్లో ఆనందం నింపి పండుగ వాతావరణాన్ని సృష్టించిందని అన్నారు.
ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని వివరించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని సదానందం చెప్పారు. గతంలో ఎన్నడూ రైతు భరోసా వేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ఇటువంటి పండుగ వాతావరణాన్ని ఏర్పర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,జిల్లామంత్రిపొన్నంప్రభాకర్ , జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లిసత్యనారాయణకు,హుజూరాబాద్‌నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్య వ్యవస్థ దోపిడీని అరికట్టాలి.

- బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్.
- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎంఈవో కు వినతి



**జనసముద్రం న్యూస్ జూన్ 26 హుజురాబాద్**
విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, కార్పొరేట్ సంస్థలలో దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఎంఈవో కు బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ వినతి పత్రం సమర్పించారు,
ఈ సందర్భంగా పంజాల రేవంత్ మాట్లాడుతూ బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంఈఓలకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన
1. ప్రతి ప్రైవేట్ కళాశాలలో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి .
2. ప్రతి జిల్లాలో ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేయాలి.
3. అన్ని మండలాలకు రెగ్యులర్ యం. ఈ. ఓ లను నియమించాలి.
4. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి. 5. కార్పొరేట్ సంస్థలలో పేద విద్యార్థులకు 25% ఉచితంగా కోటాను అమలు చేయాలి.
హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోసంతోష్,శివకుమార్,అరవింద్,అవినాష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం, భీమారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత,

## పదేళ్లలో ఒక్క ఇల్లు కట్టని బి ఆర్ ఎస్ ప్రభుత్వం: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,





**జనసముద్రం న్యూస్ భీమారం జూన్ 26:**
గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా నిర్మించకుండా బి ఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు,సోమవారంరోజునభీమారం మండలంలోని 10 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు భీమారం రైతు వేదిక వద్ద మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, మొదటి విడతలో ఇండ్లు రాని ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల ప్రత్యేక అధికారి కల్పన, భీమారం తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో మధుసూదన్, ఎంపీఓ సతీష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కంపెనీ నిర్మించొద్దు



**జనసముద్రం న్యూస్ ,జూన్ 26**
**చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట మండలం చందంపేట లో నూతనంగా నిర్మిస్తున్న కంపెనీ పనులను బుధవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. గతంలో కూడా గ్రామస్తులు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని డిఎల్పిఓకు వినతి పత్రం అందజేశారు. నేడు ఫ్యాక్టరీ యాజమాన్యం పనులు ప్రారంభించగా గ్రామస్తులు అడ్డుకొని గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కంపెని నిర్మాణ పనులు ఆపాలని కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# షైన్ హై స్కూల్ లో అవగాహనా సదస్సు నిర్వహించిన పోలీస్ సిబ్బంది.

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూన్ 26:**

మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలని, ఇందులో విద్యార్థుల పాత్ర ఎంతయినా ఉందని బోనకల్ ఎస్సై పి. వెంకన్న పిలుపునిచ్చారు. అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని బోనకల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక షైన్ హై స్కూల్ లో మంగళవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వల్ల వ్యక్తిగతం గా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం దేశం కూడా చాలా నష్టాన్ని పొందుతుందని చెప్పారు. కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ... పిల్లలు అందరు నైతిక విలువలు కలిగి ఉండాలని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకూడదు అని చెప్పారు.



ఈ కార్యక్రమం లో షైన్ హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటీషన్ లో పోస్టర్లను తయారు చేసి, అందరిని అశ్చర్య పరిచారు. ఈ కార్యక్రమం లో బోనకల్ పొదిలి వెంకన్న, పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్‌లాల్‌మియా,ప్రిన్సిపాల్‌శ్వేత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకాశం ఇంజనీరింగ్ విద్యా సంస్థల అధినేత దివంగత కంచర్ల రామయ్య గారికి సంతాపం తెలియజేసిన దేవరకొండ శ్రీనివాస రావు, విజయవాడ కాంగ్రెస్ పార్టీ పీ సీ సీ మెంబర్





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 26,**

కుప్పం యం ఎల్ సి, కుప్పం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ప్రకాశం ఇంజనీరింగ్ విద్యా సంస్థల అధినేత కంచర్ల శ్రీకాంత్ నాన్న గారు అయినా కంచర్ల రామయ్య గారు కొన్ని క్రితం కందుకూరు లో మరణించారు , కాగా ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ శ్రీనివాస రావు కంచర్లరామయ్య కి నివాళులు అర్పించి కంచర్ల శ్రీకాంత్ గారిని పరామర్శించారు

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.26) జనసముద్రం న్యూస్ చర్లపల్లి:**

తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం రోజున చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజికాలనీమరియువిద్యామారుతి నగర్ లో పర్యటించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలు గాకృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్,డప్పు గిరిబాబు, పాండాల శివకుమార్ గౌడ్,జోన్న ప్రభాకర్ రెడ్డి,కోలా నరేష్,కడియాల బాబు,జోన్న వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చెత్త ట్రాక్టర్ ను గ్రామంలో తిప్పాలి

**జనసముద్రం న్యూస్ ,జూన్ 26 చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా**

చెత్త ట్రాక్టర్ ను గ్రామంలో తిప్పాలి. లేకుంటే చెత్త పేరుకుపోయి సీజనల్ వ్యాధులకు గురై ప్రమాదం ఉంది. గ్రామ కార్యదర్శి ఈ విషయంపై స్పందించి ట్రాక్టర్ లో డీజిల్ పోసి చెత్తను డంపుయార్డుల్లోకి వెళ్లేలా చేయాలి. ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేసి చెత్త కోసం ప్రత్యేక ట్రాక్టర్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ సర్కార్ ట్రాక్టర్లను మూలన వేయడం సరికాదు అని బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బందెల సుధాకర్ అన్నారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూన్ 26 :**



ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మంద రాములు(42) తండ్రి వెంకటేశ్వర్లు రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని గమనించిన స్థానికులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకువెళుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. రాములు తాటి ముంజలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు, కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు.

# దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.26)జనసముద్రం న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం రోజున మినీ మీటింగ్ హాల్లో మండల తహశీల్దార్ లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొని భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని మండల తహశీల్దార్ లను ఆదేశించారు.

# మోడల్ స్కూల్లో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం







**జూన్ 25 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)**

చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను బుధవారం రోజు చింతపల్లి CI సార్ మరియు ఎస్సై మోడల్ స్కూల్‌ను సందర్శించి యాంటీ నార్కోటిక్స్ డ్రగ్స్‌వారోత్సవాలసందర్భంగావిద్యార్థులకుమత్తుపదార్థాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా మోడల్ స్కూల్ నందు పెయింటింగ్ పోటీని నిర్వహించారు.

# పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి :-దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.26) జనసముద్రం న్యూస్ భువనగిరి:**

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.బుధవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ అధికారి డిపిఓ కి ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో ఏళ్ల తరబడిగా కార్మికులుగా పనిచేస్తున్నారని అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని,సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన ప్రభుత్వము అమలు చేయలేదని,అట్టడుగువర్గాలకు సంబంధించిన, కులాలకు సంబంధించిన వారు గ్రామాలలో డ్రైనేజీని ఇతర విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదని ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న అన్ని రంగాల



ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించడం కోసం ప్రభుత్వానికి చేతులు వస్తున్నాయి కానీ,తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవలు చేస్తున్నగ్రామాలనుశుభ్రంచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ఎందుకు ఈ నిర్లక్ష్యమని వారు అన్నారు.జిల్లాలో ఒక నెల మొదలుకొని తొమ్మిది నెలలుగా గ్రామాల్లో కార్మికులకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ఇచ్చే వేతనాలు తక్కువ,ఆ వేతనాలు కూడా సకాలంలో రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చిత్తశుద్ధితో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో



ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని,రికార్డులో పేరు లేని గ్రామపంచాయతీ కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బందెల భిక్షం,గడ్డం ఈశ్వర్,నాయకులు బొల్లెపల్లి స్వామి,బాబు,పరమేష్,స్వామి,కిష్టయ్య,అనిత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను వ్యతిరేకించండి

**- ఈనెల 27న హైదరాబాదులో జరిగే ధర్నాను విజయవంతం చేయండి**

**- సిద్ధోజు కవిత, టి పి టి ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ జూన్ 26 :**

మహబూబాబాద్ జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను విధ్వం చేసే విధానాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఈనెల 27న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత పిలుపునిచ్చారు

హైదరాబాదులో నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం బలాష్టి రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య పట్ల నేరపూరిత నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ఒక విధానంగా ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి ప్రజలకు విద్యను దూరం చేసే ప్రైవేట్,



కార్పొరేట్‌విద్యనుప్రోత్సహిస్తున్నాయనివిమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ,కాషాయకరణను వేగవంతం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసిన గత ప్రభుత్వ విధానాలనే ప్రస్తుత పాలకులు కూడా అమలు చేస్తున్నారని వాపోయారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యా రంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేయడము సరికాదని అన్నారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, పబ్లిక్ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో విద్యారంగంలో తీసుకొస్తున్న మార్పులు అన్ని స్థాయిలలో ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసి దళితులకు, ఆదివాసీలకు నిరుపేదలకు, మధ్య తరగతి ప్రజలకు విద్యను దూరం చేసే విధంగా ఉన్నాయని ఈ తిరోగమన మార్పులకు వ్యతిరేకంగా హైదరాబాదులో నిర్వహించే ధర్నాలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ విద్యారక్షణ కమిటీ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజు, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు బొల్లం శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్, గణపురంబిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, పిడిఎస్యు జిల్లా నాయకులు మునగాల మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు ఆబోతు అశోక్, ఉపాధ్యాయులు ఎన్ నరసింహారావు, బి మంగీలాల్ సోమ రవి, జీ నాగరాజు,ఎస్.కెఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమశాఖ గురుకులాల్లో

**- ఐఐటీ, జేఈఈ, నీట్ సబ్జెక్టు నిపుణుల కొరకు దరఖాస్తులు**

**- తేదీ:27, 28 లలో రాత పరీక్ష, ఇంటర్వ్యూలు**

**కరీంనగర్(జనసముద్రం న్యూస్)**

సాంఘిక సంక్షేమశాఖ గురుకుల విద్యాలయాల సీవోఈ కాలేజీల్లో ఐఐటీ, జేఈఈ, నీట్, సీఎంఏ, క్లాట్ లో తగిన శిక్షణ ఇచ్చేందుకు వృత్తి అర్హత, అనుభవం కలిగిన నిష్ణాతులైన బోధకులను తాత్కాలిక పద్ధతిలో పనిచేసేందుకు దరఖాస్తులు చేసుకోవచ్చుని విద్యాలయాల సంస్థ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 27న గణితం, ఫిజిక్స్,కెమిస్ట్రీబోధకులకోసంగౌలిదొడ్డి(హైదరాబాద్ ), 28న బాటనీ, జువాలజీ, సీఎంఏ, క్లాట్ కోసం నార్సింగి (హైదరాబాద్)లో రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపింది.

గౌలిదొడ్డిగురుకులం(బాలురు),బాలికల గురుకులం, ఉప్పల్(బాలురు), కరీంనగర్(బాలికలు) నార్సింగి (బాలికలు),షేక్‌పేట(బాలురు),మహీంద్రహిల్స్(బాలికలు),ఫలక్‌నుమా(బాలికలు)గురుకులవిద్యాలయాల్లో బోధించాల్సి ఉంటుంది. నీట్ కు సంబంధించి చిలుకూరు(బాలురు), సరూర్ నగర్(బాలికలు). సీఎంఏ,క్లాట్‌ఇబ్రహీంపట్నం(బాలికలు),హైదరాబాద్ (బాలురు) బోధించాల్సి ఉంటుంది.

**గురుకుల కాలేజీల్లోసబ్జెక్టు వారీగా ఖాళీల వివరాలు**

మ్యాథ్స్ 20 పోస్టులు, ఫిజిక్స్ 21, కెమిస్ట్రీ 20, బాటనీ 10, జువాలజీ 9, సీఎంఏ ఫౌండేషన్(అన్ని పేపర్లకు)4.క్లాట్ (లీగల్జనింగ్ 1, లాజికల్ రీజనింగ్ 1, క్వాంటిటీ టెక్నిక్స్ 1) తగిన అర్హతలు కలిగిన





అభ్యర్థులు పరీక్ష, డెమో ఇంటర్వ్యూలకు తమ అర్హతపత్రాలతో హాజరుకా వొచ్చని అధికారులు తెలిపారు. ఎంపికైన వారికి, వారి అనుభవం ఆధారంగా గంటకు రూ.650 వరకు గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు గురుకులాల కార్యదర్శి అలగు వర్షిణి స్పష్టం చేశారు. వివరాలకు హెల్ప్ లైన్ నం: 04023391598లోమరియుస్థానికసిఓఈఅలుగు నూర్‌ప్రిన్సిపల్‌శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించాలన్నారు.

# భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వ సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 26**

మహబూబాబాద్ జిల్లా భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వసూచనలుప్రకారంచర్యలుతీసుకోవాలన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి,రెవిన్యూడివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతోకలిసిసమీక్షసమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య



రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారం నిమిత్తం మొదటగా రాష్ట్రంలోని కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు, జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో (39513)దరఖాస్తులువచ్చాయని,ప్రభుత్వంసూచించిన నిబంధనల ప్రకారం సంబంధిత వారికి నోటీసులు అందించి విచారణ చేసి పరిష్కారం చేయుటకుసిద్ధంగాఉండాలనిఆయన తాసిల్దారులకు సూచించారు,

ఈసమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్ కుమార్,అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# మదనపల్లి బ్రాందీ షాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 26:**

మదనపల్లి పట్టణం, చిత్తూరు బస్టాండు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడం బుధవారం సాయంత్రం వెలుగు చూసింది. ఒకటవ పట్టణ ఎస్సై శివకుమార్ కథనం.. సుమారు 45 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి స్థానిక చిత్తూరు బస్టాండ్, టౌన్ హాల్ సమీపంలోని బ్రాందీ షాపు కు సమీపంలో చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించి సమాచారం అందించారని చెప్పారు. వెంటనే వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి, మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించామన్నారు.





జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం 26 జూన్.2025

# మత్తు పదార్థాలు వినియోగించే వారి పై కఠిన చర్యలు:-ఎస్సై అభిలాష్

**జనసముద్రం న్యూస్, కోహెడ, జూన్ 25:( కోహెడ ప్రసాదరావు)**

మత్తు పదార్థాలను వినియోగించడం చట్టరీత్యా నేరమని అలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని ఎస్సై అభిలాష్ అన్నారు.మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన వారోత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం సమావేశం నిర్వహించారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కోహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. అభిలాష్ విద్యార్థులతో మాట్లాడు తూ, మత్తు పదార్థాలను వినియోగం వలన ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా ఆర్థికంగా కుటుంబాలు చతికిల పడతాయని పైగా సమాజంలో మత్తు పదార్థాలను వినియోగించే వాళ్లను చులకనగా చేస్తారని అన్నారు. ఇన్నిఅనర్థాలున్నఈమత్తుపదార్థాలనుఉపయోగించడ ం వల్ల కలిగే దుష్పరిణామాలను కుటుంబంలోని వారిని కాకుండా, చుట్టుపక్కల ఉన్న వారిలో ఇలాంటిదురలవాట్లు కలిగి ఉన్న పక్షములో విద్యార్థు లు వాటి గురించి వివరించి చెప్పాలని సూచించారు. తద్వారా సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాల వినియోగముపైఅవగాహనపెరిగి వాటికి దూరముగా ఉండి ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల సహితం చిన్నప్పటినుండే వీటిపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో వాటికి దూరంగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలను సేవించడం విక్రయించడం



వంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా నేరం అవుతుందని అలాంటి వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.అలాగే ఇదే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న జిఎం (మార్కెటింగ్) ఎన్ వి. రాజశేఖర్ రావు కు సన్మానం

**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 26:**

సింగరేణి సంస్థలో 38 సంవత్సరాలు వివిధ హోదాలలో పనిచేసే ఈ నెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేస్తున్న జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) ఎన్ వి. రాజశేఖర్ రావు బుధవారం రోజు న జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కే. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్ వి రాజశేఖర్ రావు తో కలిసి పనిచేసిన అనుభవాలను, సింగరేణి సంస్థ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు ఎన్ వి రాజశేఖర్ రావు కు మార్కెటింగ్ విభాగంలో అప్పారావు అనుభవం ఉన్నదాన్ని సింగరేణి సంస్థ కు వారు చేసిన సేవలు మరువలేని, సింగరేణి అధికారుల సంఘం ప్రెసిడెంట్ గా ఉన్న కాలంలో అధికారులకు కోల్ ఇండియా తరహాలో పి అర్ పి వంటి అనేక హక్కులను సాధించారని, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఈడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంలో సి ఎస్ ఆర్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఉద్యోగుల కొరకు





పవర్ ప్లాంట్ ప్రధాన గేటు వద్ద బస్టాండ్ నిర్మాణం, ఉద్యోగులు కార్మికుల కోసం వారసంతా, ఉద్యోగుల పిల్లల కోసం పవర్ ప్లాంట్ ఆవరణలో సింగరేణి పాఠశాలను ఏర్పాటు చేయడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈ డి, సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ ఎన్ వి రాజశేఖర్ రావు సింగరేణి సంస్థలో దాదాపు 38 సంవత్సరాలు సుదీర్ఘంగా విధులు నిర్వహించారని, 1987 సంవత్సరంలో సింగరేణి లో ఉద్యోగం పొంది అంచెలంచలుగా ఎదుగుతూ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) గా ఉన్నత స్థాయికి చేరుకున్నారని, సింగరేణి వ్యాప్తంగా పనిచేసిన ప్రతి చోట చాలా నిబద్ధత అంకితభావంతో పని చేశారని వారి శేష జీవితం ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కె. శివ ప్రసాద్ చీఫ్ (ఓ అండ్ ఎం) అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (ఈ అండ్ ఎం) మదన్ మోహన్, డీజీఎం (పర్సనల్) డి.కిరణ్ బాబు పాల్గొన్నారు

# ఖని ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో గాడి తప్పిన పాలన

**- నర్సింగ్ సిబ్బంది పైన కాంట్రాక్టు సూపర్ వైజర్ వేధింపులు**
**- కష్టపడి పనిచేసుకుంటున్న వారిని తోలగించి అధికార పార్టీ నేతల అనుచరులను పెట్టిచుకుంటున్న నేతలు మద్దెల దినేష్**

**జనసముద్రం న్యూస్ : జూన్ 26**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

గోదావరిఖని లోని ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో రోజు రోజు కి రాజకీయ జోక్యం పెరిగిపోతుందని, అస్పత్రి పాలన గాడి తప్పిందని కాంట్రాక్టు పద్దతిలో పని చేసే వారె రాజకీయ అందండలతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సూపర్ వైజర్ క్రింది స్థాయి సిబ్బందితో పాటు అస్పత్రిలోని ప్రభుత్వ నర్సింగ్ సిబ్బందిని మానసికంగా వేదిస్తు పైశాచికానందం ఆనందం పొందుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అగ్రహం వ్యక్తం చేసారు.

అనంతరం అయిన మాట్లాడుతూ ప్రభుత్వ అస్పత్రిలో అధికార పార్టీ నేతల అనుచరులను ఏర్పాటు చేసుకొని వారి సొంత ప్రయివేట్ అస్పత్రి లాగ భవిస్తున్నారని అస్పత్రిలో పనిచేసే ప్రభుత్వ సిబ్బంది మరియు కాంట్రాక్టు సిబ్బంది పైన ఒక సూపర్ వైజర్ ఆడపిల్లలను వేధింపులకు గురిచేస్తూ రక్షానందం పొందుతుంటే సూపరిండెంట్ ప్రిన్సిపాల్ గార్లకు పట్టింపు ఉండదా అని ప్రశ్నించారు.

మాకు కాంట్రాక్టు సూపర్ వైజర్ వాళ్ళ మాకు ఇబ్బందులుఅవుతున్నాయని సాక్షాత్తు సూపరిండెంట్ కి నర్సింగ్ సిబ్బంది వినతిపత్రం ఇచ్చిన కనీసం పట్టింపు లేదు అలంటి సూపరిండెంట్ ఉన్న లేనేట్టే అని ఆరోపించారు.

ఇక సూపర్ వైజర్ కు ఒక ఆర్ఎంఓ స్థాయి అధికారి మద్దతు తెలపడం సిగ్గు చేటు అని పార్కొన్నారు. అస్పత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది ని వేడిస్తున్నారని తెల్సి కూడా వారికి



అండగానిల్వల్సినఆర్ఎంఓఅధికారిఓకరువేధింపులక ం గురి చేసే సూపర్ వైజర్ అంటే ఎందుకు అంత ప్రేమ అని వారికి అండగా నిల్వడంలో వారి ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు.

మరి నాలుగు రోజుల క్రింద కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న అయిదుగురు సిబ్బంది ని తొలగించరని పత్రిలలో చూసాం కదా మరి వారి కోసం ఈ ఆర్ఎంఓ అధికారి అండగా ఎందుకు నిలవటం లేదు అన్నారు.

అధికార పార్టీ నేతలు అస్పత్రిలో నిర్వహణలో తల దూర్చి వారికి నచ్చిన వారిని కాంట్రాక్టర్ కి చెప్పి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం నచ్చని వారిని తిలగించాలని చెప్పడం జరుగుతుందని విమర్శించారు.

అస్పత్రిలో చిన్న చిన్న తప్పిదాలు తెల్సి తేలియక చేస్తేనే తొలగించే ప్రిన్సిపల్, కాంట్రాక్టర్లు, అధికార పార్టీ నేతలు మరి ఆడపిల్లలను వేదిస్తున్నవి కనపడటం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేసారు. వేధింపులకు గురిచేస్తున్న సూపర్ వైజర్ తొలగించి ఒకమహిళాసూపర్ వైజర్ నియమించాలని డిమాండ్ చేసారు.
అస్పత్రి పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని వారోనికోసారిఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు.

ఇక గత ప్రభుత్వంలో మెడికల్ కళశాల మంజూరై దానికి అనుగుణంగా అస్పత్రి బెడ్ల సంఖ్య పెంచడం వల్ల శనిటేషన్, సెక్యూరిటీ, పెషేంట్ కెర్ సంబందించిన టెండర్ల ద్వారా వందకు పైగా ఉద్యోగులను నియమించుకున్నారు, ఇందులో భాగంగావారుమూడేళ్లనుండి ఉద్యోగం చేసుకుంటూ వారి కుటుంబాలను పోశించుకుంటున్నారని ఇప్పుడు ప్రభుత్వం మరి దాదాపు రెండు ఏళ్ళు దగ్గరికి వస్తున్న తరుణంలో మెడికల్ కళశాల ప్రభుత్వ అస్పత్రిలలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది 60 మందికి పైగా తోలగిస్తున్నామని అధికార పార్టీ నేతలు కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చరని ప్రచారాలు జరుగుతున్నాయని ఒకవేళ అదే నిజం అయితే స్థానిక రామగుండం ఎమ్మెల్యే అలాంటి ఆలోచన విరమించుకువాలని కూలి నాలి చేసి కష్టపడి అస్పత్రిలో పని దొరికించుకొని పనిచేసుకుంటున్న వారిని వారి కుటుంబ సభ్యులను రోడ్డునపడేయకండనిఎమ్మెల్యేనికోరుతున్నామన్నారు.

ప్రభుత్వ జనరల్ అస్పత్రిలో మెడికల్ కళశాల లోమీఅనుచరవర్గం మీ పేరు చెప్పుకొని అరాచకాలు సృష్టిస్తున్నారనిఅలాంటివారినిప్రోత్సహించడమనుక ోవాలని,మరియుఅస్పత్రిలో సిబ్బందిని తలగించకుండా మరింత కొత్త సిబ్బందిని నియమించే విదంగా నుండి వైద్య ఆరోగ్య శాఖ డిఎంఈమంత్రివర్యులునుండి ఆర్డర్ తీసుకరావాలని ఎమ్మెల్యే కి దినేష్ సూచించారు.

# యువత బంగారు భవిశ్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్

**-స్వచ్ఛసమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ పాటుపడలి..**
**-పెద్దపల్లి జిల్లా న్యాయమూర్తి కుంచాల సునీత..**

**జనసముద్రం న్యూస్ : జూన్ 26**
**(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

స్వచ్ఛమైన సమాజానిర్మాణానికి ప్రతిఒక్కరు పాటుపడాలని పెద్దపల్లి జిల్లా న్యాయమూర్తి కుంచాల సునీత పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా గోడప్రతిని విడుదల చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,



మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్సుకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ అథేటిక్స్ సెక్రటరీ స్వప్నరాణితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

# దేవరకొండ మోడల్ స్కూల్ లో డ్రగ్స్ పై ఏఎస్పీ మౌనిక జాగృతి సందేశం





**జనసముద్రం దేవరకొండ జూన్ 26**

దేవరకొండ మోడల్ స్కూల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏఎస్పీ మౌనిక పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ఉపన్యాసం ఇచ్చారు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దని ఏఎస్పీ మౌనిక విద్యార్థులకు సూచించారు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్నారు మత్తు పదార్థాలు తాత్కాలికంగా ఆనందం పొందవచ్చేమో కానీ జీవితంలో విలువైన భవిష్యత్తును కోల్పోవడం జరుగుతుందని ఎస్పీ మౌనిక అన్నారు గంజాయి డ్రగ్స్ గుట్కాలాంటి వాటిని పాఠశాల ఆవరణలో పూర్తిగా నిషేధించి ప్రశాంతమైనటు వంటి విద్యాలయాలుగా తీర్చి దిద్దడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని తెలిపారు
ఈ కార్యక్రమంలో సీఐ నరసింహులు ఎస్సై నారాయణరెడ్డి ప్రిన్సిపల్ మల్లేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి పోలీసుల వారి ఆద్వర్యంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మాధక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగహన





**- పెయింటింగ్ పోటిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి బహుమతులు ప్రధానం**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మాధక ద్రవ్యాలకు వ్యతిరేఖంగా చొప్పదండి పోలీసుల వారిఆద్వర్యంలోమాదకద్రవ్యాలఅవగాహనపైపెయింటిం గ్ పోటిలు నిర్వహించారు.
ఈ సందర్భంగా పెయింటింగ్ పోటిలో పాల్గోని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి బహుమతులు అందచేసారు. మాధక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి కానిస్టేబుళ్లు సృజన్‌కుమార్, అనిల్, ఖలీఫా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 36వ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న పల్నాడు జిల్లా మాచర్ల ఏపియూడబ్ల్యూజే యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 26 :**

ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులోని విష్ణుప్రియా కన్వెన్షన్ లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజే) 36వ రాష్ట్ర మహాసభలు రెండు రోజుల నుంచి జరుగుతున్నాయి.
బుధవారం ( జూన్ 25) నాడు జరిగిన సమావేశంలో పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజే యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు డి. భువన, డి. నాగరాజు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు వి.మురళి, ఎస్కే జిలాని, జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన లక్కిరెడ్డిపల్లె ఎమ్మార్వో &ఎక్సైంజ్ సీ ఐ





**రాయచోటి,జనసముద్రం న్యూస్,జూన్26:**

రాయచోటి పట్టణం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ నందు లక్కిరెడ్డిపల్లెకి వచ్చిన నూతన ఎమ్మార్వో క్రాంతి కుమార్ మరియు ఎక్సైజ్ సీ ఐ కిషోర్ కుమార్ రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిమర్యాదపూర్వకంగాకలిసి,పుష్పగుచ్ఛంతోసత్కరించారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో వ్యక్తి మృతి

**జూన్ 26 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).:**



చింతపల్లి మండల పరిధిలోని అనాజిపూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం ఎల్లారెడ్డి బావి గ్రామానికి చెందిన శిఖలమెట్టల అభిలాష్ తన ద్విచక్ర వాహనమైన పల్సర్TS07G 245బండి పై తన స్వగ్రామం నుండి హైదరాబాదుకు వెళుతుండగా ఉదయం ఆరు గంటల సమయంలో అనాజిపూర్ సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టడంతో తలకు మరియు ముఖానికి తీవ్ర గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణాలు వాహనాన్ని అతివేగంగా నడపడం తోపాటు హెల్మెట్ ధరించకపోవడం మరియు మృతుడు మద్యం సేవించి ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై రామ్మూర్తి తెలియజేశారు.



# ఉరేసుకుని చేనేత కార్మికుడు ఆత్మహత్య

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 26:**

ఉరి వేసుకుని చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లె మండలంలో వెలుగు చూసింది. తాలూక ఎస్ఐ చంద్రమోహన్ కథనం.. సత్యసాయి జిల్లా, ధర్మవరం కేతిరెడ్డి కాలనీలో ఉంటున్న చేనేత కార్మికుడు భోజనపు నాగరాజ(60) మూడు రోజుల క్రితం మదనపల్లిలో ఉన్న కూతురు ఇంటికి వచ్చి నట్లు తెలిసింది. ఏంకష్టం వచ్చిందో ఏమో.. మదనపల్లె-బెంగళూరు రోడ్డు, చిప్పిలి డైరీ వద్ద చెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram